TIMES OF VARTHA (09-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/9/2024 6:46 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 09- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 41 | పేజీలు 09 | వెల : 6/-

నివాసిత భవనాల జోలికి వెళ్లం

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిర్మించి నివాసముంటున్న భవనాల జోలికి వెళ్లమని, కేవలం నిర్మాణ దశలో ఉన్న భవనాలను మాత్రమే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టంచేవారు. ఆదివారం చోటుచేసుకున్న కూల్చివేతలపై వస్తున్న విమర్శలకు ఆయన స్పందించారు. హైడ్రా చేపడుతున్న కూల్చివేతలకు సం బంధించి కొన్ని వివరణలను కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిర్మించబడి, వ్యక్తులు ఆక్రమించిన ఇల్లు లేదా కు టుంబం నివాసమున్న కట్టడాలను ఏదీ కూల్చివేయబడదని తెలిపారు. ఎఫ్‌టిఎల్ లేదా బఫర్‌లోకి వచ్చే కొత్త నిర్మాణాలను కూల్చివేయబడతాయని తెలిపారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోనలలో ఫ్లా ట్లు, ఖాళీ స్థలాలుగానీ, భవనాలు గానీ, భూములుగానీ కొనుగోలు చేయరాదని కమిషనర్ సూ చించారు. వ్యక్తిగత ఇండ్లు అలాగే స్థలాలు కొనుగోలు చేసే ముందు అవి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయా? లేదా? అని ముందుగా ప్ర జలు నిర్ధారించు కొవాలని హైడ్రా కమిషనర్ ప్ర జలకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ని చెరువులకు సంబంధించిన ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల వివరాలను తెలుసుకునేందుకు హెచ్ఎండిఏ వెబ్‌సైట్‌లోని లేక్ ప్రొటెక్షన్ కమిటీలో తెలుసుకోవచ్చని, లేదా హైడ్రా కార్యాలయానికి వచ్చి వివరాలను తెలుసుకోవడం, సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని, ఏదేని కొనుగోలు చేసుకునేముందు పూర్తి వివరాలను తెలుసుకున్న అనంతరమే కొనుగోలు చేయాలా? వద్దా? అనేది నిర్ధారించుకుని భవనం, ప్లాటు, ఫ్లాట్స్ కొనుగోలు చేయాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు

మీడియా అకాడమీకి రూ.10 కోట్లు

వ్యవస్థలపై నమ్మకం పెంచేందుకు ప్రక్షాళన జేఎన్‌జే హౌసింగ్ సొసైటీకి భూపత్రాలను అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి

మిగతా జర్నలిస్టులకు ఫ్యూచర్‌సిటీలో భాగస్వామ్యం చేస్తామని హామీ

సమస్యలను ప్రజాకోణంలో రాసేది కమ్యూనిస్టు పత్రికలే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వారందరిని ఫ్యూచర్ సిటీలో భాగస్వాములను చేస్తామని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సమాచార శాఖ, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి (పేట్ బషీర్‌బాగ్) భూమికి సంబంధించిన హక్కు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్లు జర్నలిస్టులని కొనియాడారు. అలాంటి జర్నలిస్టులు అనారోగ్యం బారిన పడకుండా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి . ఇండ్ల స్థలాలు కేటాయించాలని నిర్ణయించినట్టు గుర్తుచేశారు. ఆరోగ్య భద్రత కూడా కల్పించారు. దాదాపు 1100 మంది జర్నలిస్టుల సమస్యకు కాంగ్రెస్ పాలనలోనే శాశ్వత పరిష్కారం చూపించినట్టు తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారముంటుందని తన నిశ్చితాభిప్రాయమంటూ, అయితే పరిష్కరించాలనే వారికి నిబద్ధత ఉండాలని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చిక్కు సమస్యగా మారితే దానికి పరిష్కారం కాంగ్రెస్ చూపించిందని ఉదహరించారు. జవహర్‌లాల్ నెహ్రూ పేరు మీద ఏర్పడిన సొసైటీ సమస్యకు ఆయన వారసులుగా తాము పరిష్కరించినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పైనుంచి ఆదేశాలుండవని సీఎం స్పష్టం చేశారు. అంతా పాలనాపరమైన ప్రక్రియలో భాగంగా జరిగిపోతుందని తెలిపారు. ఆ ప్రక్రియలో భాగంగా ఇంతకాలం పట్టిందే తప్ప జాప్యం కాదని చెప్పారు. న్యాయపరమైన చిక్కులు మళ్లీ ఎదురవకుండా ఉండేందుకే తగిన జాగ్రత్తల కోసం సమయం తీసుకున్నట్టు తెలిపారు.వ్యవస్థలపై నమ్మకం పెంచేందుకు ప్రక్షాళన చేస్తున్నట్టు సీఎం తెలిపారు. సమాజంలో రాజకీయ వృత్తి పట్ల చిన్నచూపు చూసే పరిస్థితి నెలకొందని

మిగతా 9లో..

టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన

తుంగతుర్తిలో నాయకులతో కాని పని.. అధికారులు చేసి చూపించారు..

7లో..

మరోసారి ఎస్సారెస్పీ సాగర్ గేట్లు ఎత్తివేత

ఎగువ నుంచి ఉధృత ప్రవాహం

ప్రాజెక్టుల నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అటు మహారాష్ట్ర.. ఇటు కర్నాటకలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మంజీరా నది నుంచి ప్రవాహం పెరగడంతో ఎస్సారెస్పీకి మరోసారి వరద ఉధృతి పెరిగింది. లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా.. 24 గేట్లు ఎత్తి దిగువకు 1.26 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నట్టు ఏఈఈ రవి తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన మహారాష్ట్రతో పాటు ఇటు నిజాంసాగర్ గేట్లు సైతం ఎత్తివేయడంతో మంజీరా నీరు వచ్చి గోదావరిలో కలుస్తుండటంతో వరద ప్రవాహం పెరిగింది. దాంతో శనివారం పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరువకావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం శనివారం రాత్రి 10:45 గంటలకు 9 గేట్లు ఎత్తి 28,116 క్యూసెక్కుల మిగులు జలాలు దిగువకు విడుదల చేశారు. వరద పెరుగుతున్నా కొద్దీ క్రమంగా గేట్లు ఎత్తివేత పెంచుతూ ఆదివారం సాయంత్రం 7 గంటల సమయానికి 24 గేట్ల ద్వారా 99,968 క్యూసెక్కులు గోదావరి నదిలోకి వదిలి ఎస్కేప్ గేట్ల ద్వారా 4000 క్యూసెక్కుల జలాలు గోదావరి నదిలోకి వదులుతూ వరద కాలువ ద్వారా 18000, కాకతీయ ప్రధాన కాలువకు 4000 క్యూసెక్కుల జలాలు వదులుతూ మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కుల తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి 1091 అడుగులు 80.50 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1090 అడుగులు 80 టీఎంసీల నీటిమట్టం ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

నాగార్జునసాగర్‌కు పోటెత్తుతున్న వరద

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో 24 గేట్లు ఎత్తి 2.99 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

దూకుడు ప్రదర్శిస్తున్న హైడ్రా

- మూడు చెరువుల్లో ఆక్రమణలు నేలమట్టం
- ఉద్రిక్తతల మధ్య మాదాపూర్, అమీన్‌పూర్,
- దుండిగల్ పరిధిలో భారీ భవంతులు, డూప్లెక్స్
- విల్లాలు, అక్రమ లే అవుట్లు కూల్చివేత
- జయభేరి కన్‌స్ట్రక్షన్స్‌కు నోటీసులు
- గచ్చిబౌలిలోనూ ఆక్రమణదారులకు తాఖీదులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా మరింత దూకుడు పెంచింది. ఆదివారం మూడు ప్రాంతాల్లో భారీబందోబ స్తు మధ్య కూల్చివేతలను జరిపింది. హైదరాబాద్ నగర శివార్లలోని అమీన్‌పూర్ పెద్ద చెరువు, దుండిగల్ మల్లంపేట్ లోని కత్వా, మాదాపూర్ సున్నం చెరువు వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. ఈ సందర్భంగా మాదాపూర్ సున్నం చెరువు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. కూల్చివేతలను అడ్డుకునే క్ర మంలో ఐదుగురు వ్యక్తులు పెట్రోలు పోసుకుని ఆత్మహత్యా యత్నం చేశారు. పోలీసులు అ డ్డుకుని, అక్కడి నుంచి వారిని తరలించి ఆక్రమ ణలను కూల్చివేశారు. దీంతో కూల్చివేతలు నిరంతరాయంగా సాగాయి. అయితే, సున్నం చెరువు ప్రాంతంలో ఒడిశాకు చెందిన కూలీలు వేసుకున్న గుడిసెలను కూడా తొలగించారు. గుడిసెవాసులు కొందరు ఆగ్రహానికిలోనై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యా యత్నం చేశారు. ఆదివారం ఉ. 5.30 గం.ల ప్రాంతంలోనే కూల్చివేతల ప్రాంతాలకు చెరుకున్న దాదాపు 30 టీంలు, అత్యాధునిక హైడ్రాలిక్ క్రేన్‌లతో భారీ పోలీసు బందోభస్తు మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేపట్టారు.

ఐదు అంతస్థుల భవనం నేలమట్టం

మాదాపూర్ లోని సున్నం చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మిస్తున్నటువంటి నాలుగు అంతస్తులది ఒకటి, రెండు అంతస్తులది మరొకటి భవనాలను కూల్చివేసి, 30కిపైగా షెడ్ లను అధికారులు నేటమట్టం చేశారు. 10 ఎకరాల చెరువు భూమిని హైడ్రా తిరిగి స్వాధీనం చేసుకున్నది. అమీన్‌పూర్ పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలోని 51 ఎకరాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, రోడ్లను సైతం ఆక్రమిస్తూ పద్మావతి నగర్‌లో ఏర్పాటు చేసిన అక్రమ లేవుట్‌కు సంబంధించిన ప్రహరీ గోడతో పాటు రెండు సెక్యూరిటీ గదులను అధికారులు తొలగించారు. దుండిగల్ మల్లంపేట్ కత్వా చెరువు ఎఫ్ .టి.ఎల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి 11 డూప్లెక్స్ విల్లాలను అధికారులు తొలగించి 2 ఎకరాల చెరువు భూమిని హైడ్రా స్వాధీనం చేసుకున్నది. పలువురు అడ్డుకునే ప్రయత్నాలు

మిగతా 9లో..

మహిళలకు త్వరలో వడ్డీ లేని రుణాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. త్వరలోనే రాష్ట్రంలోని మహిళలకు లక్షల్లోనే వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించనుంది. రాష్ట్రంలో ఉన్న మహిళలకు రూ.20 వేల కోట్లు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మహిళా సంఘాల ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ రూ.20 వేల కోట్ల వడ్డీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలు, ఏ నియోజకవర్గంలో ఎన్నెన్ని మంజూరు, ప్రభుత్వ పరంగా అందించే చేయూత, బ్యాంకర్లతో లింకేజీ తదితర అంశాల్లో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. విధి విధానాలు, మార్గదర్శకాలు, నిబంధనలు ప్రభుత్వం త్వరలోనే విడుదల చేస్తుందని తెలిసింది. ఆరు గ్యారంటీల్లో అధికంగా మహిళలను ఆకర్షించే ఈ వడ్డీ లేని రుణాల హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా అక్కాచెల్లెమ్మలకు పెద్ద పీట వేస్తూ మహిళా ప్రాధాన్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు, యవతులు, విద్యార్థినులు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తోంది. అలాగే గృహ జ్యోతి పథకాన్ని అమలు చేసింది. 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగిస్తే బిల్లు కట్టనవసరం లేని పథకాన్ని కొనసాగిస్తోంది. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా అమలు చేస్తోంది. తాజాగా కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంకా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అయ్యింది. సున్న వడ్డీతో మహిళలకు రుణాలు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రతి సభ్యురాలికి వ్యక్తిగత జీవిత భీమాను కూడా అమలు చేయనుంది. తెలంగాణలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక భరోసానిచ్చేందుకు 'తెలంగాణ మహిళాశక్తి'

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 09-09-2024

ఆర్థిక సహాయం అందజేసిన లారీ డ్రైవర్స్

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన అంతటి స్వామి గౌడ్ గత వారం రోజుల క్రితం ప్రమాదంలో గాయపడటంతో తోటి డ్రైవర్స్ వారి కుటుంబానికి 54 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయాలతో తొందరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు..దీనికి సహకరించిన డ్రైవర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా సీఎం సహాయనిధి

అంబటి వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే సిఫార్సు చేయబడిన సీఎం రిలీఫ్ఫండ్ చెక్కులను చిన్న మండవ గ్రామానికి చెందిన బండి లక్ష్మీనారాయణకు 15000/- లింగం రామకృష్ణకు 15000/- మండే వెంకట్రావమ్మ కు 15000/- చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు చేతులు మీదుగా ఈరోజు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు , జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల సేవాదళ్ అధ్యక్షులు పరసగాని సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరి రవికుమార్, డోకుపర్తి గోపాలరావు ,వల్లపట్ల రమేష్ , బండి అప్పారావు ,పర్చగాని బుల్లి వెంకయ్య, కృష్ణ, పరశురాం మొదలగు వారు పాల్గొన్నారు.

మొదటి రోజు పూజ కార్యక్రమంలో విగ్రహ దాత



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలం లోని పుట్టపాక గ్రామంలో దేప జనార్దన్ రెడ్డి కాలనీలో మొదటి రోజు పూజ కార్యక్రమంలో భాగంగా విగ్రహ దాత, పుట్టపాక కాంగ్రెస్ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంబల్ల కృష్ణ ,శ్రీవాణి దంపతులచే పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు %ణ. జీ. =% యూత్ పాల్గొనడం జరిగింది

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

జగన్నాధపురం నల్లబంధం వాగు వద్ద పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తానని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

మంచినీటి క్యాన్లపంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆదేశాలతో మున్నేరు వరదకు గురైన వారికి మంచినీరు సౌకర్యార్థం మంచినీటి క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది.

ఎడపల్లి మండలంలో విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సర్వ విఘ్నాలు తొలగించే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడు వినాయక చవితి సందర్భంగా శనివారం కాలనీలలో, ఇండ్లలో కొలువుదీరాడు.ఈమేరకు తమ తమ ఇండ్లలో, కాలనీ మండపాల్లో ప్రతిష్టించిన గణనాథునికి మహిళలు, పురుషులు, పిల్లలు ఘనంగా పూజలు నిర్వహించారు. 9నుండి 11రోజుల పాటు పూజలు అందుకోనున్న వినాయకుడికి మొదటి రోజు ఉండ్రాళ్ళు, పండ్లు, పంచభక్ష పరమాన్నాలతో నైవేద్యాలను సమర్పించారు. ఉదయం నుంచే ప్రజలు పూజా సామాగ్రిని సమీకరించి తమ ఇండ్లలో గణపతి విగ్రహాలను ప్రతిష్టించారు. ఎడపల్లి మండలంలో ఈయేడు మట్టి గణపతి ప్రతిష్టించడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఎత్తున మొగ్గు చూపారు.వివిధ సంస్థలు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేపట్టడంతో పిఒపి విగ్రహాల వైపు ప్రజలు ఆసక్తి చూపారు.మరికొందరు మట్టితో స్వయంగా గణపతులను తయారు చేసి తమ ఇండ్లలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించారు.సోషల్ మీడియా,టీవీలలో వచ్చిన సమాచారంతో ప్రజలు మేల్కొని పర్యావరణ పరిరక్షణలో తాము భాగస్వాములం అని నిరూపించు కుంటున్నారు.40 నుండి 50 శాతం మంది ప్రజలు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలోని యువకులు,పిల్లలు తమ తమ కాలనీల్లోపెద్ద ఎత్తున మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్టించారు.మొదటి రోజు వినాయకున్ని తమ తమ గ్రామాల్లో భారీ ర్యాలీ, బారాత్లతో మండపాల వద్దకు తీసుకొచ్చి ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రి 11వరకు విఘ్నేశ్వరుని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. పలు మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

నిబద్ధత కలిగిన కమ్మినిస్టు అవులూరి బక్కిరెడ్డి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పార్టీ ఇచ్చిన పిలుపులలో తుచా తప్పకుండా అమలు చేసే నిబద్ధత కలిగిన కమ్యూనిస్ట్ కార్యకర్త అవులూరి బక్కిరెడ్డి అని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కొనియాడారు. చింతకాని మండలం కోమాట్లగూడెం గ్రామంలో శనివారం అనారోగ్యంతో మరణించిన బక్కిరెడ్డి మృత దేహానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేంధర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు తో కలిసి అయన నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ 1986 నుండి బక్కిరెడ్డి తో తనకు ప్రత్యక్షంగా పరిచయం ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందులలో ఉన్నప్పుడు వారిని వెంకటేపెట్టుకొని నాయకుల వద్దకు తీసుకొని వచ్చేవాడని అయన గుర్తు చేశారు. నాగిలిగొండ, నేరడా కోమాట్లగూడెం, పొద్దుటూరు గ్రామాల్లో జరిగే ఏ కార్యక్రమాలకైనా ఆయన హాజరైయ్యేవాడన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కి ప్రధాన అనుచరుడిగ ఉంటూ పార్టీ ఇచ్చిన పిలుపులను తుచా తప్పకుండా పాటించేవాడని ఆయన కొనియాడారు. పార్టీ గ్రామ శాఖా కార్యదర్శి గా, మండల కార్యవర్గ సభ్యులుగా అయన పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి ఎనలేనిధన్నారు. అయన మృతి పార్టీ కి, కోమాట్లగూడెం ప్రజానీకానికి తీరని లోటన్నాడు. అయన కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి ని తెలియజేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు,ఏపూరి రవీంద్ర బాబు,చింతకాని మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, పగిడిపల్లి ఏసు, బారసా నాయకులు వేముల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు లక్కీరెడ్డి బాబుల్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు పంది నాగేశ్వరావు, పంది పుల్లయ్య, చాట్ల మురార్జీ, వేముల జానికి రాములు, షేక్ పుల్లా సాహెబ్, షేక్ సైదులు, ఐలూరి రామిరెడ్డి, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పదిమలా వెంకటనరసయ్య, కోమాట్లగూడెం సర్పంచ్ వేమిరెడ్డి తిరుపమ్మ,ఎంపీటీసీ చాట్ల భగవాన్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.60 వేలు మంజూరు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

సీఎం రిలీఫ్ ఫండ్ కింద చిట్టి మోదు అర్జున్ కి శ్రీ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో 60 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగినది. మండల కాంగ్రెస్ నాయకులు పెంటల అప్పారావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కూచిపూడి రవి , మాజీ సర్పంచ్ నక్కనబోయిన కృష్ణ, గ్రామ కార్యదర్శి చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, చిట్టి మోదు కొండలు, చిట్టి మోదు ఆదినారాయణ, బలగాని విజయ్, చలగొండ్ల సాయి, బో లా భాను, గాడుదల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి విక్రమార్క సిఫార్సు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన కాటంనేని పానకాల రావు, బూర ఏడుకొండలు, ఆళ్ల కస్తూరి,పణితి హనుమంతరావు కు సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మడుపల్లి భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవింద రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, మేడ వెంకట్రావు,సీనియర్ నాయకులు ఆళ్ల సుధాకర్ రావు,నరిసింగుల బిక్షమయ్య,పోలూరి పుల్లారావు , ఆవుల బాబు, బూర వెంకట్రావు, సారిక బాబు, మాజీ వార్డు మెంబెర్ జక్కుల వెంకటేశ్వర్లు,జాల శ్రీను, జాల నాగేశ్వరావు, మేడ త్రివేణు, కంచర్ల, పూర్ణ పానకాల స్వామి గుడి కమిటీ మెంబెర్ బూర వీరబాబు పాల్గొనడం జరిగింది.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

.ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తుళ్లూరు పరిధి బాబుకి, చిర్రా శీను కి, తెల్ల గొర్ల సుగుణకి, తెల్ల గొర్ల త్రివేణి కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,మాజీ ఎంపీపీ కొపురు పూర్ణయ్య , మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ , రైతు సంఘం మండల అధ్యక్షులు కొప్పుల గోవిందరావు , పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నబి , సొసైటీ డైరెక్టర్ ఆళ్ల శీను , గ్రామ మాజీ ఉపసర్పంచ్ కంచుమర్తి నరేష్ బాబు , బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు బద్రి నాగేశ్వరావు , కూచిపూడి విజయ్ కుమార్ , షేక్ నాగులమీరా ,చిర్రా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా భక్తుల సందడి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఎన్ఎస్పి క్వార్టర్స్ లో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయకుని పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు రమణ శర్మ విచ్చేసిన ప్రతి భక్తులకు గోత్ర నామాలతో పూజలు నిర్వహించి స్వామివారి అనుగ్రహంతో తీర్థ ప్రసాదములు అందజేసినారు ఈ సందర్భంగా స్వామివారి దీవెనలు కలగాలని ఆశీర్వదించినారు

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది . ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస రావు, మండల అధ్యక్షులు నందు పటేల్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ , రాష్ట్ర యువ నాయకులు భానోత్ రమేష్ , మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ సభ్యత్వం చేస్తుంటే ఓర్చుకోలేని పోచారం శ్రీనివాసరెడ్డి వారి అనుచరులు లేని పోనీ అపోహలు సృష్టించి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులపై దొంగ కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అందరు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం చేసేది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికే నని తెలియజేశారు.కార్యకర్తలకి ఎటువంటి ఇబ్బంది తలపెట్టిన సహించేది లేదనిహెచ్చరించారు. 40 సంవత్సరాలుగా కష్టనష్టాలకు ఓర్చి అప్పటి అధికార పార్టీలో ఉన్నటువంటి ఇదే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన పార్టీలు మారకుండా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయడం జరిగింది.ఎంపీ ఎలక్షన్లో ఇదే పోచారం శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తరపున ప్రచారం చేసి బిజెపి పార్టీకి ఓట్లు వేయించడం జరిగింది మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి కృషితో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షిట్కార్ నీ బాన్సువాడ నియోజకవర్గం తరపునుంచి 9000 మెజారిటీ ఇవ్వడం జరిగింది .ఎంపీ ఎలక్షన్ తర్వాత జాయిన్ అయిన పోచారం శ్రీనివాస్ రెడ్డి అదే పాత పద్ధతిలో కార్యకర్తలపై కేసులు పెట్టడం తీవ్రంగా ఖండించారు. వారి వైఖరి మార్చుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. ఎంపీ ఎలక్షన్లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ కేటాయించినటువంటి ప్రొసీడింగ్లను క్యాన్సిల్ చేయడం వారి హెూదాకు తగదని తెలియజేయడం జరిగింది. కేవలం నియోజకవర్గం అభివృద్ధి కోసం మాత్రమే చెప్పుకునే పోచారం శ్రీనివాస్ రెడ్డి నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని తెలియజేశారు. క్యాన్సిల్ చేసినటువంటి ప్రొసీడింగ్లను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మళ్లీ తిరిగి అప్రూవ్ చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలమడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూస్వాముల దౌర్జన్యాలను నిరసిస్తూ తెలంగాణ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కమ్యూనిస్టుల నాయకత్వంలో నిర్వహించటం జరిగిందని, ఈ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పేదలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూముల్ని పేదలు భూస్వాముల నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని దీని ద్వారా కుల మత ప్రాంతావిభేదాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించటం జరిగిందనీ ఆయన తెలిపారు. నేటి బిజెపి నాయకులు ఈ పోరాటానికి మత రంగు పులిమి హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ ప్రజల త్యాగాలను వక్రీకరిస్తున్నారని, దీన్ని విమోచన అని విద్రోహం అనే పేరుతో పోరాటాన్ని నీరు గార్చే చట్టం సరైంది కాదని, ఇది కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజలు భూములపై హక్కులు సాధించే విజయం పొందిన దినమని వారు తెలిపారు. దీనికి నిజమైన వారసులు కమ్యూనిస్టు పార్టీ నాయకులేనని వారన్నారు. అందువలన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల పేరుతో ప్రజల్లో జరిగిన చరిత్రను తెలియజేయడం కోసం జిల్లాలో బోధన్, నిజామాబాద్, ఆర్మూర్ కేంద్రాలుగా సదస్సులు నిర్వహించాలని జిల్లాకు కమిటీ నిర్ణయించిందని, ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వై. గంగాధర్, సుజాత, జంగం గంగాధర్, నన్నే సాబ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రూశేగం భూమయ్య మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలం శాంతాపూర్ గ్రామంలోఎస్సి వాడలో శ్రీ యువ చైతన్య గణేష్ మండలి విగ్రహ దాత సుందరి వెంకటేష్ దంపతులతోవినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రూ షేగం భూమయ్య మాదిగ తోపాటుయూత్ సభ్యులు అధ్యక్షులు సాయిరాం, సుందరి సాయిలు, కర్ల సాయిలు, సుందర వెంకటేష్ ,సోనాయిల లింగయ్య, హన్మ సాయిలు, వతుందరిసాయిలుకుల పెద్దలు, గ్రామ పెద్దలు, అందరూ కలిసి పాల్గొన్నారు.

మున్నేరు బాధితులను పరామర్శించిన



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-ఖమ్మం

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి , రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ , చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఖమ్మం మున్నేరు బాధితులను పరామర్శించడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి సౌజన్యంతో 3500 కుటుంబాలకి నిత్యవసర వస్తువులు దుప్పట్లు బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ నాయక్ పాల్గొనడం జరిగింది.

సాహిత పరిశోధనల్లో ఆణిముత్యం

చిరస్మనీయుడు కామ్రేడ్ డాక్టర్ కె. ముత్యం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట రామయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డాక్టర్ కే. ముత్యం సంస్మరణ సభ నిజామాబాద్ నగరంలో వినాయక్ నగర్ లోని బస్వా గార్డెన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. సంస్మరణ సభకు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేముల పల్లి వెంకట రామయ్య మాట్లడుతూ కామ్రేడ్ ముత్యం శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం, సర్వదేవ భట్ల, రామనాథం సుబ్బారావు ప్రాణిగ్రహి జీవిత చరిత్ర, చిందుల ఎల్లమ్మ తెలంగాణ శాస్త్రాలు పిండిప్రోలు లాంటి అనేక పుస్తకాలను భవిష్యత్ తరాల కోసం ప్రచూరించి అందించాడనీ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షులుగాగెలుపొందిన వ్యక్తి అని, ప్రజా సమస్యలపై అనేక ప్రజా పోరాటాలు చేసిన వ్యక్తి, మార్క్సిస్టు దృక్పథంతో అనేక పుస్తకాలు రచించారన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ఉద్యమ సాహిత్య పరిశోధన జీవితంగా బతికినవాడు ముత్యం, ప్రజా దృక్పథంతో గతితార్కికంగా విశ్లేషించాడు, గొప్ప వివేచనతో గతాన్ని వర్తమానానికి అన్వయించాడన్నారు. పరిశోధకుడిగా డాక్టర్ ముత్యానికి ఉత్తరాంధ్రకి పెనవేసుకొని ఉన్న బంధం విడదీయరానిది అన్నారు. నూతన ప్రజాస్వామిక దృక్పథంతో సామాజిక నిబద్ధతతో నికార్సయిన విప్లవదృక్పథంతో కామ్రేడ్ ముత్యం చేసిన సాహిత్య సంస్కృతిక పరిశోధనలను కొనసాగిస్తూ అతను స్వాసించిన మానవీయ ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు మన అందించగల నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం కుమార్తె ప్రత్యూష జమిని, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మేనేజింగ్ ట్రస్టి, గొర్రెపాటి మాధవరావు, సిపిఐ ఎం ఎల్ న్యూ కేంద్ర కమిటీ సభ్యులు జే వీ చలపతిరావు, మాజీ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, పొద్దు ఎడిటర్ బేస రాందాస్, న్యూ డెమోక్రసీ నాయకులు దాసు, వేల్పూర్ భూమయ్య, గౌతం కుమార్, పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, సూర్య శివాజీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ మృతదేహాన్నికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల సుధాకర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రాగాఢ సానుభూతి తెలిపిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు.నివాళులర్పించిన వారిలోఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, సీతంపేట మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, ఆళ్ల రవీందర్, సీతంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి బసవయ్య, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల సైదులు మెడ.వెంకట్రావు, యాదయ్య, కాటమనేని పుల్లయ్య,పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలకు గ్రీన్ బోర్డ్‌లు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బీజేపీ పార్టీ బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్, దిశా కమిటీ మెంబర్, వడ్డేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూరేళ్ల శ్రీధర్ జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండలంలోని 17 గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు ఆయన గ్రీన్ బోర్డులను వితరణ చేశారు.ఆదివారం ఎడపల్లి మండలం లోని జాన్కంపేట్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు,కూరేళ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలు నిర్వహించి కేకులు కట్ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, కూరేళ్ల శ్రీధర్ లు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రాథమిక పాఠశాలలకు పంపిణీ చేసేందుకు యువకులకు గ్రీన్ బోర్డులను అందచేశారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ మాట్లాడుతూ... ఎడపల్లి మండలంలో ఓచిన్న గ్రామానికి చెందిన శ్రీధర్ సర్పంచ్ గా గెలిచి అనతికాలంలోనే మండలంలో ఓగుర్తింపును పొందారని అన్నారు. అంతేకాకుండా బీజేపీ పార్టీ బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గా, దిశా కమిటీ మెంబర్ గా అంచెలంచెలుగా ఎదిగారన్నారు. ప్రశ్నించే తత్వంగల వ్యక్తి గా జిల్లాలోనే పేరు గాంచారని, దిశా సమావేశాలలో పలు అంశాలపై, సమస్యలపై తన గళం వినిపించారని అలాంటి వ్యక్తి శ్రీధర్ ఇంకా మరెన్నో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కూరేళ్ల శ్రీధర్ కు గుడి, బడి అంటే ఎక్కువగా మక్కువ చూపుతారని అందుకే మండలంలోని 17గ్రామాల ప్రైమరీ స్కూళ్లకు రూ.60 వేల విలువగల 17 గ్రీన్ బోర్డులను అందజేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్

లోని ఆయా మండలాల అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు,శక్తి కేంద్ర ఇంచార్జి లు, పార్టీ కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల ఉచితంగా భక్తులకు పంపిణీ

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో వినాయక చవితి సందర్భంగా బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ గుప్తా మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల విఘ్నాలు తొలగించే దేవుడిగా గణపతి మొదటి స్థానంలో ఉంటాడని, హిందూ సంప్రదాయాలలో వచ్చే పండుగలలో వినాయక చవితి తో ప్రారంభం అవుతుందని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడంలో మట్టి గణపతి పాత్ర ఉంటుందని భక్తులు మట్టి గణపతికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

చారిత్రాత్మక కట్టడమైన నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

నిజాం సాగర్ ప్రాజెక్ట్ నిండు కుండల నిండి ఐదు గేట్లను తెరవడం చాలాసంతోషదాయకంగా ఉందని తెలిపారు. రైతులకు వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు నిండడంతో ఆయ కట్టు రైతులుఆనందాన్నివ్యక్తపరుస్తున్నారు రెండు పంటలకు ప్రా జెక్టు ద్వారానీరుసమృద్ధిగాఅందుతు ందని ప్రాజెక్టు గేట్లు తెరవంతో సందర్శకుల తాకిడితో ప్రాజెక్టు కిటకిటలా డుతో ంది. నిజాంసాగర్ పార్కుందర్శకులతోఅహ్లాదకర వాతావ రణాన్నిసంతరించుకుంది. ఈ కార్య క్రమంలో పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి ఉద్యమ ఫోరం డివిజన్ ప్రధాన సలహాదారు, సంగెం రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మమ్మాయి కాశీరాం, మాజీ వార్డ్ మెంబర్ పుట్టి శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద పోచయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సునుగురు సత్యం, టేకుల సాయిలు, గుజ్జరి రంజిత్ కుమార్, సయ్యద్ మంజూర్ బోర్లం జామ మస్జిద్ సెక్రెటరీ, కే జి ఎఫ్ యూత్ సభ్యులు సయ్యద్ నిసార్, షేక్ ఇమ్రాన్, సమీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

భారీ పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా చెరువు లకు గండి పడి భారీగా నష్టం కలిగిందన్నారు. పంటలకు తీరని నష్టం కలిగించే అవకాశముందని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పొలాలు పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు అండగా నిలబడాలని, తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులను నిరోధించడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మిర్చి,పెసర,వరి పంటలు నీట మునిగి పెద్దఎత్తున నష్టపోవడంజరిగిందన్నారు.కేవలం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలే కాకుండా ప్రతి గ్రామంలో తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీట మునిగిన పంట పొలాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 09-09-2024

నిరుపేద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండల కేంద్రంలోని నిరుపేద బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సాలూర పాఠశాల విద్యార్థులు. సాలూర మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో గత ఏడు రోజుల క్రితం పోతుగంటి వీరయ్య అనే వ్యక్తికి చెందిన నివాసంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇళ్ళు పూర్తిగా దగ్ధమై కుటుంబం సర్వం కోల్పోయింది. దానితో వారు కట్టుబట్టలతో బయటపడ్డారు. వారిని రక్షించే ప్రయత్నంలో చాకలి సురేష్ కు రెండు కాళ్లు కాలిపోయాయి. దీంతో స్పందించిన గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ సాలూర పూర్వ విద్యార్థులు (2002-2003)బ్యాచ్ తమ వంతు బాధ్యతగా గురువారం చాకలి సురేష్, వీరయ్యల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి దోహదపడతాయని, ఉద్యోగి ఆరోగ్యాంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యుపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 60వ వార్షిక క్రీడలను ఆదివారం పట్టణంలోని సింగరేణి సిఈఆర్ క్లబ్ లో ప్రారంభించగా, ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, సింగరేణిలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఏరియా స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను రీజినల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు సటుకూరి రమేష్, డివైపిఎం మైత్రేయ బందు, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, రీజియన్ స్పోర్ట్స్ సూపర్వైజర్ సిహెచ్ అశోక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ, బాడీ బిల్డింగ్ కెప్టెన్ ఎం వెంకటేశ్వర్లు, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, యూనియన్ నాయకులు కంది శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన మైనార్టీ యువకులు

టైమ్స్ ఆఫ్ వార్త-మెండోర

కాంగ్రెస్ పార్టీ మెండోర మండల మైనార్టీ ప్రెసిడెంట్ డాక్టర్ వహీద్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులు మెండోరా ఎస్సై జి నారాయణ ను ఘనంగా సన్మానించినారు మెండోరా మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు యువకులు సన్మాన కార్యక్రమంలో రియాజ్. ఇమ్రాన్ సుమో రు. షకీల్. ఇర్ఫాన్. ఇర్ఫాన్ వజీద్దియన్ తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన వృద్ధురాలి నివాసం

మాన వత్వం చూపించిన ముస్లిం బజార్ యువకులు

టైమ్స్ అఫ్ వార్త-చంద్రుగొండచంద్రుగొండ

ముస్లిం బజార్ లో నివాసం ఉంటున్న భద్రున్నిసా బేగం ఇంట్లో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతుండంతో తన ఇంట్లో మోకాళ్ళ లోతు నీళ్లు రావడంతో ఆ వృద్ధురాలు ఇంట్లొ నుంచి బయటకు రాని పరిస్థితి దీంతో స్థానిక ముస్లిం బజార్ కి చెందిన యువకులు అబీద్, అష్రఫ్, అసిఫ్ రబ్బానీ సాదత్ నీరు బయటకు వెళ్ళటానికి కృషి చేసారు అనంతరం వారు ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ఆ వృద్ధురాలిని ఆదుకోవాలని కోరారు.

వినాయక మండపాల వద్ద విరాళాల సేకరణ బాక్స్‌లో యేర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

రాష్ట్ర ప్రభుత్వ పిలుపులో భాగంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయి నిరాశ్ర యులైన వారికి చేయూత నందించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమం ద్వారా నాగులవంచ గ్రామంలో గల అన్ని మండపాల వద్ద విరాళాల సేకరణ బాక్సు యేర్పాటు చేయడం జరిగిందని గ్రామ కార్యదర్శిని రేణుకా తెలిపారు. గణనాధుని దర్శనార్థం మండపాల వద్దకు వచ్చే భక్తులు మానవతా దృక్పథంతో తమకు తోచిన విధంగా విరాళాలను అందించి ముంపు బాధితులను ఆదుకోవడంలో తమ వంతు సహాయ సహకారాలను అందించవల్సినదిగా గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా భవన్ లో నిర్వహించే ప్రజావాణి 11కు వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో మహాత్మ జ్యోతిబా ఫూలే ప్రజాభవన్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అర్జీ లను స్వీకరించేందుకు ప్రతీ మంగళవారం, శుక్రవారం రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ నెల 10న ప్రజాభవన్లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరుగనున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణిని బుధవారానికి మార్చినట్టు ప్రజా పాలన ప్రత్యేక అధికారిణి దివ్య తెలియజేశారని అన్నారు. కావున జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించాలని కలెక్టర్ కోరారు. కాగా, జిల్లా స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని అన్నారు.

మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి రావాలి

కాంగ్రెస్ నాయకులకు డిసిసి అధ్యక్షుడు మానాల విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునీగా నియమింపబడిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 15 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో భాద్యతలు స్వీకరించడం జరుగుతుందనీ తెలిపారు. కావున జిల్లా వాస్తవ్యుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

బక్కి రెడ్డికి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

చింతకాని మండలం కొమాట్లగూడెం గ్రామానికి చెందిన సిపిఐ మండల సీనియర్ నాయకులు కామ్రేడ్ అవులూరి బక్కిరెడ్డి (67) నిన్న సాయంత్రం గుండెపోటుతో మృతి చెందినారు వారి భౌతికకాయానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, సిపిఐ నాయకులు రవీంద్రబాబు, మల్లికార్జున్ గోపాలరావు, వెంకట నరసయ్య, సీతారామరెడ్డి, రామిరెడ్డి, జానకిరాములు ,రంగయ్య, ఆది బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, పాపిని రంగయ్య, చట్ల సురేష్, కాంగ్రెస్ నాయకులు బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలి

మాదిగల మేలుకొలుపు యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొనాలి

మాదిగ జేఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

టైమ్స్ఆఫ్ వార్త - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలి. అనే ప్రధాన డిమాండ్ తో సెప్టెంబర్ 19 నుంచి హైదరాబాద్ సాయినగర్ నుంచి మాదిగల మేల్కొల్పు యాత్ర ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో ఎస్సీ జనాభా ఎంత ఉందో వారి జనాభా దామాషా ప్రకారం ఆ జిల్లాల వారీగా రిజర్వేషన్ ఫలాలు అందాలని, ఈ ప్రతిపాదనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోనూ జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టి రానున్న విద్యా ఉద్యోగ రంగాలలో వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం నియామకాలు చేపట్టబోయే డీఎస్సీ, గ్రూప్1, గ్రూప్2 మొదలగు ప్రభుత్వ ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ అనుగుణంగా జనపదామాస ప్రకారం ఎవరి రిజర్వేషన్లు ఎంతనో ఆ కులానికి అంత రిజర్వేషన్లు జిల్లాల వారీగా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబరు 19న ప్రారంభమై తెలంగాణలోని అన్ని జిల్లాలలో మేల్కొల్పు యాత్ర జరిగి సెప్టెంబర్ 30న బోనగిరిలో ముగుస్తుందని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మైసా ఉపేందర్ రాష్ట్రంలో మాదిగలకు నామినేట్ పదవులలో సమిచితస్థానం లభించలేదని, ఇప్పుడు ఇవ్వబోయే నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు జనాభా ధమాషా ప్రకారం మాదిగలకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కేటాయించాలని ఉద్యమ నేత పిడమర్తి రవికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం ఇవ్వాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అయ్యప్ప ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ అయ్యప్ప ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా భక్తులకు మట్టి గణపతి ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి సైతం 500 మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ కమిటీ బాన్సువాడ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్ రెడ్డి మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని నివారించడానికి మట్టి గణపతులు వాడాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతిని పూజిస్తే మోక్షం అధికంగా లభిస్తుందని హితవు పలికారు. హిందూ బంధువులు, భక్తులందరూ రంగురంగుల గణపతులను మానేసి, మట్టి గణపతులను పూజించి నీటి కాలుష్యాన్ని నివారణ చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో దాతలు, భక్తుల సహకారంతో, అయ్యప్ప గురు స్వాముల సహకారంతో, ఎక్కువ మొత్తంలో మట్టి గణపతులు పంపిణీ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, అయ్యప్ప గురుస్వాములు, తదితరులు ,పాల్గొన్నారు.

అకాల వర్షాలకు కొట్టుకుపోయిన చేతికొచ్చిన మిర్చినారు

అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతుల ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త - బోసకల్

మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన కోలేటి జనార్ధన్ తన వ్యవసాయ పొలంలో మిర్చి నాటేందుకు 94500 లు ఖరీదు చేసే 120 మిర్చి ప్యాకెట్లును నారు మాడులుగా పోయడం జరిగింది.అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి పరశురామ్ 33250రూపాయలు ఖరీదు చేసే 55 మిర్చి ప్యాకెట్లును నారు మడులుగా పోసి పెంచడం జరిగింది.మరో వారం పది రోజుల్లో మిర్చి తోట వేసేందుకు ఇరువురు రైతులు సిద్ధం అయ్యారు.ఇంతలోనే తూఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వారి యొక్క మిర్చినారు అంతా కొట్టుకుపోయినట్లు వారు తెలిపారు.వేలకు వేలు పెట్టుబడి పెట్టి పెంచిన మిర్చి నారు పూర్తిగా కొట్టుకు పోవడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.కొట్టుకుపోయిన మిర్చినారు మడులను వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ పెద్దలు పరిశీలించినట్లు రైతులు తెలిపారు. అధికారులూ స్పందించి తమకు న్యాయం చేయాలని ఇరువురు రైతులు కోరుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 09-09-2024

పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- 93.8 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు
- ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు అవస్థలు పడ్డ ప్రజలు
- డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజల ఇబ్బందులు

టైమ్స్ ఆఫ్ వార్త -చంద్రుగొండ

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న వాగులు వంకలు, ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో లోటట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. మండల వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఇండ్లలోకి వర్షం నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఒక్క రోజులోనే చంద్రుగొండలో 93.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఈ వర్షానికి ఎదుళ్ళ వాగు ఉధృతంగా ప్రవహించి చంద్రుగొండ సీతాయిగూడెం వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జిపై నుంచి నీళ్లు వెళ్లడంతో ప్రజల ఎవరు అటు వైపు వెళ్లకుండా పంచాయతీ అధికారులు వాగుకు ఇరువైపులా ట్రాక్టర్ ట్రక్కులను, ట్యాంకర్లను అడ్డంగా పెట్టారు. పోలీసు వారు సైతం వాగుల వద్ద నిగా ఏర్పాటు చేసి ప్రయాణికులు అటువైపు వెళ్ళకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే పోకలగూడెం, బాల్యతండా, గ్రామాల మధ్య వాగు, గానుగుపాడు, అన్నారంతండా,ల మధ్య ఉన్న వాగులపై నుంచి కూడా వరదలు రావడంతో అటువైపు కూడా ప్రయాణికులు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామపంచాయతీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంకా జిల్లావ్యాప్తంగా రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్పితే బయటికి ఎవరు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

ఫ్రీడం యూత్ గణేష్ మండపం వద్ద అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ఫ్రీడం యూత్ గణేష్ మండపం వద్ద యూత్ సభ్యులు ఆదివారం అన్నదానం నిర్వహించారు.గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని వినాయక చవితిరోజు శనివారం ఏకదంతుడిని సంప్రదాయప్రకారం పూజారుల చేత,వినాయక అష్టోత్తర నామాలు జపిస్తు,పుష్పాభిషేక జరిపించి మండపంలో నెలకొల్పారు. ఆదివారం యూత్ సభ్యులు మరియు (బయటదేశాలకు బతుకు దెరివుకోసం పోయిన ఫ్రీడం యూత్ సభ్యులసహకారముతో కలిసి) మహా అన్నదానం నిర్వహి ంచారు. ముందుగా గణనాతునికి ప్రత్యేక వంటలు చేసి నావేద్యం సమర్పించారు. అనంతరం గణ నాథుని ప్రసాదంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమములో యూత్ సభ్యులు నారాయణ గౌడ్,వివేక్, రవి యాదవ్ , ప్రసాద్ గౌడ్ టింకు, సతీష్, శివ, రాకేష్, ప్రదీప్ పి.సతీష్, జి. సందీప్ యాదవ్, కిరణ్, గ్రామ పెద్దమనుషులు పాల్గొన్నారు.

అలీసాగర్ ప్రాజెక్ట్ దిగువ ప్రాంత ప్రజలకు అలెర్ట్

భారీ వర్షాలతో గేట్లను ఎత్తనున్న అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఎగువ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ అధికారుల సూచన మేరకు ఏ సమయంలోనైనా అలీసాగర్ ప్రాజెక్ట్ వరద గేట్లను ఎత్తి వరదనీటిని దిగువకు వదలడం జరుగుతుందని ఇరిగేషన్ అధికారిణి ఏఈ రాజలక్ష్మీ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.ఈసందర్భంగా అలీసాగర్ దిగువ ప్రాంత ప్రజలు, రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. కావున ఎడపల్లి మండల రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు ముందస్తు తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామాలలో దండోరా వేయించాలని కోరారు. అలీసాగర్ గేట్లను ఏక్షణాన్నైనా ఎత్తే అవకాశాలు ఉన్నందున వాగు పరివాహక ప్రాంతంలోకి పశువులు,గొర్రెలు, మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రెల కాపరులు, రైతులు అటువైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.

సిపిఆర్ పై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జూనియర్ ఛాంబర్ ఇండూర్ వారత్సోవాల్లో భాగంగా డాక్టర్ అనుపమచే గుండెపోటుకు గురైన వారికి సి పి ఆర్ ద్వారా సత్వర చికిత్స కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగరం లోని బస్వ గార్డెన్స్ లో తైక్వాండో విద్యార్థులకు తల్లిదండ్రుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జే సి ఐ వీక్ కోఆర్డినేటర్ నయన్, జె సి ఐ ఇండూర్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, సభ్యులు నిపుణ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకుని తుంగతుర్తి కొత్త ఎస్టిఓ ఆఫీస్

భారీగా మురుగునీరు వచ్చి కంపు కొడుతున్న గవర్నమెంట్ ఆఫీసులన్నీ ఇందులోనే ఉన్న పట్టించుకోని వైనం

ఎన్నిసార్లు వార్త కథనాల్లో వచ్చిన పట్టించుకోని పాలకులు అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కార్యాలయంలో 20 లక్షలు వెచ్చించి ఆఫీసులో అన్ని ఆఫీసులకు దారి సీసీ రోడ్డు పోసినప్పటికీ మండల అధికారి ఆఫీసు పక్కనే ఎస్ టి ఓ ఆఫీసు కట్టేయడం జరిగింది.అది పూర్తయినప్పటికీ ఇంతవరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదు, కొద్ది గొప్ప నిధులు వెచ్చించినట్లయితే ఈ ఎస్ టి ఓ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేయాలి కానీ ఒక సంవత్సరం దాటినప్పటి కూడా ఈ ఎస్ టి ఓ కార్యాలయం ప్రారంభోత్సవం చేయలేదు. ఈ కార్యాలయం ముందు గుంతగా ఏర్పడి చెత్త నీళ్లు భారీగా నిలిచి పక్క ఆఫీసు వాళ్ళు నడవలేని పరిస్థితి ఇలా మండల కార్యాలయం ఉన్నదంటే ఇక మండలంలోని పలు గ్రామాల వీధులు ఎలా ఉంటాయని ముక్కుపై వేలేసుకుంటున్న మండల ప్రజలు గత పాలకుల నిర్లక్ష్యమా లేక మండల అధికారుల నిర్లక్ష్యంతో మండల అధికారి కార్యాలయం ఇలానే ఉంటదా ఎక్కడ చెత్త అక్కడనే ఉంటుందా వాటిని నెలకు ఒకసారి కూడా తీయలేని పరిస్థితిలో గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు ఉన్నారు.ఈ కార్యాలయంలో అగ్రికల్చర్ వెలుగు పలు మహిళా సంఘాలు ఆఫీసులో ఉన్న హరితహారం మొక్కలు అలాగే మండల విద్యాధికారి ఇంజనీరింగ్ డీఈ ఆఫీసు ఇవన్నీ ఈ మండల కేంద్రంలోనే ఆఫీసులో ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీ కూడా ఈ ఆఫీసులో ఇంత నిర్లక్ష్యం గత ఐదు సంవత్సరాల నుంచి కూడా హరితహారం మొక్కలు ఒక్కటి కూడా బతకపోవడం నిర్లక్ష్యానికి గురికావడం గత పాలకులకు ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న వైనం గా మారింది, ఇక మా మండలంలోని ఆఫీసులను ఇలా చూస్తే ఆఫీసు చుట్టూ ఉన్న మురికి కాలువలు కూడా శుభ్రం చేయకపోవడం, ఎక్కడ నీరు అక్కడనే నిల్వ ఉండడం కొన్ని వీధులలో మురికి కాలులు కూడా శుభ్రం చేయకపోవడం ఈ ఆఫీసుకు ఆనుకొని ఉన్న ముందు భాగంలో కాలువ కూడా మురికి నీరు వెళ్లకపోవడం దుర్గంధ వాసనలతో పక్కనే ఉన్న వ్యాపారవేత్తలు రోగాల బారిన పడుతున్నామని గగ్గోలు పెడుతున్నారు , అయినప్పటికీ పట్టించుకోని మండల అధికారులు.

ప్రభుత్వ భూమిని కాపాడే బాధ్యత అధికార పార్టీదే

టైమ్స్ ఆఫ్ వార్త,-మందమర్రి

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని ఎస్బిఐ బ్యాంక్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని, కబ్జా గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడే పూర్తి బాధ్యత అధికార కాంగ్రెస్ పార్టీదేనని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ స్పష్టం చేశారు. పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ గల వివాదాస్పద ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టగా, అక్కడికి చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కొంతమంది భూమిని కబ్జా చేసే యత్నం చేస్తున్నారని, ఆదివారం అదును చూసి నిర్మాణం చేపట్టారన్నారు. గత పది సంవత్సరాల కాలంలో జరగని కబ్జా ప్రస్తుతం జరుగుతుందని ఆరోపించారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు స్పందించి, వెంటనే చర్యలు తీసుకొని, కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. కాగా అక్కడికి చేరుకున్న మున్సిపల్ అధికారులు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండారి సూరిబాబు, టిబిజికేఎస్ కేంద్ర కమిటీ డిప్యూటీ కార్యదర్శి ఓ రాజశేఖర్, యూత్ నాయకుడు రామ్ సురేష్ లు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ కృషి

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీవిత బీమా చేయడానికి కృషీ చే స్తానని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం , ప్రభుత్వం సంయుక్తంగా ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో ట్రస్మా మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి ప్రీతి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, నేడు దేశంలో, రాష్ట్రంలో విద్యావంతులను తయారుచేసే గొప్ప పాత్ర ఉపాధ్యాయులదని కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని, ఇలాంటి గొప్ప వృత్తిలో ఉన్న ఉపాధ్యాయ లోకానికి తన వంతుగా సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ట్రస్మా చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సైతం తగిన ప్రాధాన్యతను ఇచ్చి, గురుపూజోత్సవం జరిపేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి ప్రీతి, ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారులు యాదగిరి శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్, మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు , మంచిర్యాల పట్టణ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, రాష్ట్ర, జిల్లా నాయకులు పద్మా చరణ్ , బాలాజీ, విక్రమ్ రావు, భాగ్యలక్ష్మి, మధుసూధన్, లక్ష్మీనారాయణ, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

గత నెలలో ఊరు మందమర్రి గ్రామానికి చెందిన ఇద్దరు యువతుల తల్లిదండ్రులు మృతి చెంది అనాథలకు మారిన యువతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందచేశారు. ఆదివారం ఊరు మందమర్రి గ్రామంలోని వారి స్వగృహంలో వారిని పరామర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన భూనేని దోనాచారి,లక్ష్మి దంపతులు అనారోగ్యంతో మరణించగా, వారి ఇరువురు కుమార్తెలు అర్చన,అభిలాష లు అనాథలుగా మారి, పేదరికంతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని, తల్లిదండ్రులను కోల్పోవడంతో చదువుకునే ఇద్దరు ఆడపిల్లలు రోడ్డున పడే పరిస్థితి రావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కష్ట సుఖాలను తెలుసుకొని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరికీ వెన్నంటి ఉంటామని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం అందించాలన్న తాము సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, బండి శంకర్, సట్ల సంతోష్, రవి కిరణ్, రాజేష్, తిరుపతి యాదవ్, శంకర్ లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల ఎస్బిఐ బ్యాంక్ పక్కన ఉన్న ఖాళీ భూమిని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని ఎస్బిఐ బ్యాంక్ పక్కన గల వివాదాస్పద ప్రభుత్వ భూమి లో ఆదివారం నిర్మాణం పనులు చేపట్టగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆ స్థలాన్ని సింగరేణి 2017 సంవత్సరంలోనే ప్రభుత్వానికి అప్పచెప్పిందని, అప్పటి కమీషనర్ స్థలం చుట్టూ ప్రహరీ గోడను సైతం నిర్మించారని గుర్తు చేశారు. ఆ నిర్మాణాన్ని కొంతమంది కూలగొట్టి, కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆదివారం జరుగుతున్న నిర్మాణ పనులను స్థానిక వ్యాపారులు, ప్రజలతో కలిసి అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ భూమిలో వెంటనే లైబ్రరీ నిర్మించి, చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, ఎండి ఇసాక్, నర్సీజి లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 09-09-2024

మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ వర్గం నాయకులు ఆరోపించిన ఆరోపణలలో వాస్తవం లేదు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించినటువంటి ప్రెస్ మీట్లో వారు మాట్లాడినటువంటి మాటలన్నీ అవాస్తవాలు అని దొంగలే దొంగ దొంగ అన్నట్టుగా వారి ప్రవర్తన ఉంచుకొని కేవలం యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతూ దొడ్డి దారిన ఎన్నికలలో గెలవాలని ఓటర్ ఐడి కార్డులను ట్యాంపరింగ్ చేస్తూ వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా వారి అభ్యర్థులు ప్రవర్తించడం, పోచారం శ్రీనివాస్ రెడ్డి పైన అవస్తవాలను అడ్డు అదుపు లేకుండా మాట్లాడటం వీటన్నిటినీ ఖండిస్తూ ఆదివారం వర్ని మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడిగా ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. మరో మారు అవాస్తవాలను మాట్లాడితే ఊరుకునేది లేదని హితబోధ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం కి మెమోరాండం

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

నాగులవంచ నుంచి పాతర్లపాడు వెళ్లే రహదారులు బండి రేవుని పరిశీలించడానికి వచ్చిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఈ బండి రేవు బ్రిడ్జికి తక్షణమే నిధులు మంజూరు చేసి నిర్మించాలని 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భారీ వర్షాలు వచ్చినా తుఫాన్లు వచ్చిన రాకపోకలు నిలిపివేయబడుతున్నాయని వరద ఉధృతికి ఈ బండి రేవు పూర్తిగా కొట్టుకుపోయిందని డిప్యూటీ సీఎం కి మెమోరాండం ఇవ్వటం జరిగింది. వారి వెంటనే ఆర్ అండ్ బి అధికారులు పిలిచి ఎస్టిమేట్ వేయించి ప్రొపోజల్స్ పంపమని ఈ బ్రిడ్జి కి నిధులు శాంక్షన్ చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బి ప్రసాద్ రావు, మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ మద్దినేని నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బి శేషగిరిరావు ,తాళ్లూరు రాము తదితర గ్రామస్తులు ఈ విజ్ఞాపన వచ్చిన వారిలో ఉన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునితో సమావేశమైన దుర్గం రఘునాథ్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం హైదరాబాద్ లోని జ్యోతిభవన్లో జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్హెచ్ఆర్సి) రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం రఘునాథ్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల హక్కులను కాపాడడం కోసం, అదేవిధంగా 1950 నుంచి ఇప్పటివరకు దళితులకు భూమి పట్టా లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులను, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు సకాలంలో పరిహారం అందకపోవడం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించాల్సిందిగా కోరారు. అదేవిధంగా బలహీన వర్గాల సమస్యలపై, మానవ హక్కుల రక్షణకై జాతీయ స్థాయిలో నిర్వహించే పోరాటానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సింది కోరారు. అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ సానుకూలంగా స్పందిస్తూ, దుర్గం రఘునాథ్ చేసిన సేవా కార్యక్రమాలు తోపాటు ఆయన పోరాట పటిమను అభినందిస్తూ, ఢిల్లీలో చేసే ఎటువంటి కార్యక్రమానికైనా సహకారం ఉంటుందని హామీ ఇచ్చారన్నారు.

రోడ్డు ప్రమాదం ఇరువురికి తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త -చంద్రుగొండ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాన్ని బొలెరో కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివారాల్లోకెళ్తే ఖమ్మం జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన ఇనుముల నాగేశ్వరరావు, ఇనుముల రాము, ఇరువురు వారి ఇంట్లో దేవుని పెట్టుకోవాలని శనివారం చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామంలోని వాళ్ల చుట్టాల ఇంటికి వచ్చి మేక పిల్లని కొనుక్కొని వెళ్తున్న క్రమంలో తిప్పనపల్లి గ్రామంలో జాతీయ రహదారి దాటుతుండగా అటువైపు నుంచి వేగంగా వస్తున్న సింగరేణి సంస్థకు చెందిన బొలెరో వాహనం బలంగా ఢీ కొట్టింది దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో నాగేశ్వరరావు పరిస్థితి విషమంగా ఉండటంతో గ్రామస్తులు హుటాహుటిన 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసి విచారణ చేపట్టారు.

సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి దామర్ల కిరణ్ ఆదివారం విధులకు హాజరు కాకపోవడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు తెలియజేశారు. విధులకు వచ్చి ఉదయం, మధ్యాహ్నం సంబంధించి రిజిస్టర్లో సంతకం చేసి ఆ తర్వాత పంచాయతీ కార్యాలయంలో సీట్లో లేకుండనే టైం కాకముందే హుటా హుటిన వెళ్ళిపోతారు. గ్రామ ప్రజల సమస్యలు తీర్చవలసిన పంచాయతీ కార్యదర్శి సరైన సమయానికి పంచాయతీ కార్యాలయంలో లేకపోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ కార్యదర్శి పై కొందరు జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశారు. స్థానికులు కార్యదర్శి అందుబాటులో లేకపో వడంతో చాలా సేపు ఎదురుచూసి స్థానిక ఎంపీడీవో కి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతుండడంతో వివిధ గ్రామాల ప్రజల అతలాకు తలమై ఇబ్బంది పడుతుంటే ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలోనే ఉండాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామాలలో ఎంత వర్షపాతం పడుతుందో తెలియజేయాలని, వాగులు వంకలు నిండిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎవరు ఫోన్ చేసినా ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. కానీ మండల కేంద్రంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి దామల్ల కిరణ్ అందుబాటులో ఉండట్లేదని ప్రజావాణి కార్యక్రమంలో కూడా కనిపించడం లేదని గ్రామ ప్రజలు అనేక స్థానిక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. అదేవిధంగా మండల కేంద్రమై ఉండి కూడా గ్రామంలో పారిశుధ్యం పై శ్రద్ధ చూపటం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. గ్రామ ప్రజలు పంచా యతీ కార్యదర్శి సంతకం కోసం గ్రామపంచాయతీ కార్యాల యం కు వచ్చి అడిగితే పంచాయతీ కార్యదర్శి లేరు అంటూ వర్కర్లు చెబుతున్నారు. మండల పరిషత్ సమావేశాలకు హాజరు కావడం లేదని అతనిపై ఆరోపణలు కూడా వస్తున్నా యి. అతనిపై మరల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామంటూ గ్రామ ప్రజలు అంటున్నారు. అలాగే కొన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కూడా సమయపాలన పాటించ కుండా ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి దీనిపై సంబంధిత అధికారులు అందుబాటులో ఉండని పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..

జర్నలిస్ట్ కాలనీలో ఆకట్టుకున్న కేదార్నాథ్ వినాయకుడు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ జర్నలిస్ట్ కాలనీలో ఏర్పాటుచేసిన కేదార్నాథ్ వినాయకుడు భక్తులను ఆకట్టుకుంది. మండప నిర్వాహకులు మండపాన్ని అందంగా అలంకరించారు. భక్తులు కేదార్నాథ్ వినాయక విగ్రహాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, తోపాటు పిన్నూరి మల్లికార్జునరావు గురుస్వామి, భక్తులు, హిందూ బంధువులు, జర్నలిస్ట్ కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా కంకణాల రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కంకణాల రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పటేల్ గార్డెన్ లో ఆదివారం ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి, ట్రస్మా ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంకణాల రమేష్ ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి, ఆయనను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర రావ్, ట్రస్మా సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అందుకున్న రమేష్ ను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు అభినందించారు.

రిటైర్డ్ కార్మికులు రివైజ్డ్ పెన్షన్ అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణిలో పదవీ విరమణ పొందిన అర్హులైన కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ రివైజ్డ్ పెన్షన్ వెంటనే అమలు చేయాలని సింగరేణి విశ్రాంత కార్మికుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా ఉన్న మిగులు కార్మిక క్వార్టర్లను విశ్రాంత కార్మికులకు కేటాయించాలని, గ్రాట్యుటీతో సంబంధం లేకుండా ఎవరి క్వార్టర్లను వారికే కేటాయించాలన్నారు. అదే విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో దిగిపోయిన రిటైర్డ్ కార్మికులకు వారి మస్టర్ల ప్రతిపాదికన రావాల్సిన లాభాల వాటా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రేణికుంట్ల కొమురయ్య, బొలిశెట్టి రాజయ్య, పోలు సంపత్, దాసరి ఎల్లారం, జక్కం రాజయ్య, శనిగారపు రాజేష్, కొత్తపల్లి తులసీదాస్, బందెల అశోక్, రమణ, ముడిమడుగుల శంకర్, సిహెచ్ లచ్చయ్య, రేగుంట స్వామి, నాయిని శంకరయ్య, వడ్లకొండ పీరయ్య లు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడుతున్న వారి నుండి రక్షణ కల్పించండి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మీడియా సంస్థ పేరుతో కొంతమంది తనను బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకొని, తమకు, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ హీరా లాల్ కోరారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల క్రితం మహిళలకు విద్య బోధన కోసం పట్టణంలో సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల స్థాపించడం జరిగిందని, ఆ కాలంలో కళాశాల స్థలాన్ని ఊరు మందమర్రి కి చెందిన కే సురేందర్ రావు వద్ద కొనుగోలు చేశామని తెలిపారు. ఇటీవల కాలేజీ సరిగ్గా నడవక, అప్పులు పేరుకు పోయాయని, ఈ క్రమంలో కాలేజీని అమ్మకానికి పెట్టగా, హైదరాబాద్ కు చెందిన కొంతమంది కళాశాలను కొనుగోలు చేసేందుకు సిద్ధపడ్డారని వివరించారు. ఆ క్రమంలో మంచిర్యాలకు చెందిన ఒక పత్రిక, అదే విధంగా ఒక యూట్యూబ్ న్యూస్ ఛానల్ పేరుతో విలేకర్లమని చెప్పుకుంటూ, డబ్బులు కావాలంటూ బెదిరిస్తున్నాడని, వారికి పట్టణానికి చెందిన సిపిఐ నాయకుడు ఒకరు మధ్యవర్తిత్వం వహిస్తూ, అందరూ కలిసి తమను డబ్బుల కోసం వేధిస్తున్నారన్నారని ఆరోపించారు. వారి నుండి తమకు, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. గత రెండు మూడు రోజులుగా స్థానిక వాట్సప్ గ్రూపులలో ఈ వివాదానికి సంబంధించిన పలు పోస్టులు వైరల్ గా మారాయని, పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతుందన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్, పోలీస్ శాఖ స్పందించి, వారి నుండి తమను, తమ కుటుంబాన్ని కాపాడి, తమకు న్యాయం చేయాలని కోరారు.

అధైర్య పడకండి అండగా ఉంటా

ముష్టికుంట్ల పర్యటనలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో బీసీ కాలనీలో ఇళ్లలో వరద నీరు చేరడంతో వరదమయమై బీసీ కాలనీ వాసులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీనిలో భాగంగా ఆదివారం ముష్టికుంట్ల గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించి వరద ముంపుకు గురైన బాధితులను పరామర్శించి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు, గ్రామస్తుల కోరిక మేరకు వరద ముంపుకు గురికాకుండా ఆర్ అండ్ బి రోడ్డు వెంబడి డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే స్పందించి అంత ఎస్టిమేట్ వేసి పంపాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ముష్టికుంట్ల గ్రామంలో పల్లె దవాఖాన శిథిలావస్థకు చేరడంతో దాని చుట్టూ నీరు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్నందున డిప్యూటీ సీఎం భట్టి దృష్టికి నాయకులు తీసుకెళ్లగా వెంటనే భట్టి అధికారులను వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైతే పల్లెదవ ఖానా నూతన భవనముకు పూర్తిగా ఎస్టిమేస్ట్ వేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రజలు వివిధ సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సైదా నాయక్,చేబ్రోలు వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ,వట్టికుంట రామకృష్ణ,పిల్లలమర్రి నాగేశ్వరరావు,బీపీ నాయక్, షేక్ జానీ పాషా, ఎస్ కే బడే, చేబ్రోలు మల్లికార్జున్, జోనబోయిన గోవిందు,ఎస్.కె జానీ,భూక్య బద్రు నాయక్, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 09-09-2024

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

రాష్ట్ర ప్రభుత్వం గత రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా దూదేకుల నూరు భాషా ముద్దుబిడ్డ డాక్టర్ రియాజ్ నీ నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేయగా ఆదివారం వరంగల్ జిల్లా కాజీపేట లోని బాబా మిని ఫక్షన్ లో బీసీ ముస్లిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆయనకు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దూదేకుల నూర్ భాషా సంఘం ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్, దూదేకుల నూరు భాష ముద్దుబిడ్డ డాక్టర్ రియాజ్ ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి సలామొద్దీన్, చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎండి షరీఫ్, రాష్ట్ర ముస్లిం జేఏసీ ఆర్గనైజేషన్ సభ్యులు ఎండి మునీర్ లు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి కి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మున్నేరు ప్రవాహ ప్రాంతం పక్కనున్న చిన్న మండవ గ్రామంలో ఇసుక మేటలు పెట్టి పంట పొలాలకు, రైతులకు, రోడ్డు లకు తీవ్రత నష్టం జరగడంతో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి నష్టపరిహారం అందించ వలసిందిగా చింతకాని మండల సేవాదళ్ అధ్యక్షులు పరసగాని సతీష్ వినతి పత్రం అందజేశారు. వారు దానికి సానుకూలంగా స్పందించి నష్టపరిహారం అందజేస్తామని హామీని ఇచ్చారు.

టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందించిన

తుంగతుర్తిలో నాయకులతో కాని పని.. అధికారులు చేసి చూపించారు..

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతురాజు వెంకన్న)

తుంగతుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి ఆనుకొని ఉన్న సీసీ రోడ్డు సరిగా లేక మురికి కాలువ లేక నీరు నిలిచి గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ వార్డులోని సిసి రోడ్డు అటు ఇటు ఎత్తుగా ఉండడం మధ్యలో వంపుగా ఉండడంతో నీళ్లు నిలిచి భారీగా వరద నీరు ఎటుపోకపోవడం తో వీధి ప్రజలు నాలుగు సంవత్సరాల నుండి మొరపెట్టుకున్నప్పటికీ ఈ గ్రామంలో 14 వార్డులు ఉన్నప్పటికీ కొన్ని వార్డులకే పరిమితంగా గ్రామపంచాయతీ నిధులను వెచ్చించి వృధాగా ఖర్చుపెట్టిన ఏ వార్డు సభ్యుడు గ్రామ పెద్దలు ప్రతిపక్ష పార్టీలు కూడా అడగలేని స్థితిలో ఈ గ్రామము నిలిచింది. ఉదాహరణకు ఈ వార్డు లో మురికి నీరు వర్షపు నీరు బయటికి వెళ్లే పరిస్థితి లేక ఈ సీసీ రోడ్డు మీదనే మురికి నీరు చేరడంతో ఈ వార్డు సభ్యులు ప్రజలు ఈ మురికి నీళ్లలో నుండే నడవ వలసింది వచ్చేది లేదా పక్క వీధి నుండి పోవాల్సిందే ఇలాంటి తరుణంలో ఎన్నోసార్లు మా పత్రిక (టైమ్స్ ఆఫ్ వార్త)లో కథనం రావడంతో దానికి స్పందనగా రెండు మూడు రోజుల నుండి ఈ వార్డుకు రాతి పొడి తో సహ కంకరణ పరిచి నీరు నిలవకుండా ఓకే పక్కకు వెళ్లేటట్టు చేయడంతో నీరు ఎక్కువగా నిలవడం లేదు ఇంకా ఈ వీధికి సీసీ రోడ్డు ఎత్తుగా చేసే పనులు ఉన్నాయి గత ఎనిమిది నెలల నుండి సర్పంచులు లేక నిధులను వెచ్చించలేక గ్రామ ప్రజల గగ్గోలుకు మండల అధికారులు దిగి రావడం కొంత గ్రామ పంచాయతీ నిధులను వెచ్చించి ప్రస్తుత బాటను వేశారు మా పత్రికలో వచ్చిన వార్తకు స్పందనగా గ్రామపంచాయతీ మండల అధికారులు స్పందించి కొద్ది పెట్టుబడి తో మరమ్మతులు చేపట్టారు,వార్డు సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ఏది ఏమైనాపటికి ఈ

గ్రామానికి అధిక నిధులు వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ సభ్యులు గానీ వాడు సభ్యులు గానీ గ్రామ సర్పంచ్ గాని పట్టించుకోకపోవడంతో నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్న వార్డు సభ్యులు,తక్షణమే ఇప్పటికైనా మా వార్డును బాగు చేయాలని మండల అధికారులను జిల్లా అధికారులను కోరనైనది,మా గ్రామ పంచాయతీ అపరిశుభ్రంగా ఉండడంతో దోమలు భారీగా గ్రామ ప్రజలను కుట్టడంతో అనేక వ్యాధుల తో జరాలతో రోగాల బారిన పడుతున్నామని ఎన్నోసార్లు మండల అధికారులకు తెలియపరిచినప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకొని గ్రామపంచాయతీలో వీధులను పరిసరాల పరిశుభ్రతను పాటించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ గ్రామంలో ఇంకా అనేక సమస్యలు కొట్టుమిట్టాడు తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ

ప్రజలు. తుంగతుర్తి మండలం నియోజకవర్గంలోనే చాలా పెద్ద గ్రామంగా 5000 వేల జనాభాకు ఎక్కువగా ఉన్న గ్రామపంచాయతీకి నిధులు ఎక్కువగా వచ్చినప్పటికీ వాటిని గత పాలకులు దుర్వినియోగం చేశారని మా గ్రామ ప్రజలుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మా గ్రామాన్ని బాగు చేయాలని కోరుతున్నారు..

లంబోదరుని ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి: బిజెపి సీనియర్ నాయకులు కొలన్ గోవింద్ రెడ్డి

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 08

లంబోదరని ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని శంకర్‌పల్లి మండల బిజెపి సీనియర్ నాయకుడు గోవింద్ రెడ్డి అన్నారు. మొదటి రోజు గణనాథునికి బిజెపి యువ నాయకులు సాయికిరణ్ రెడ్డి, కార్తీక్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆవాహన మండపారాధన, అంగపూజ అష్టోత్తరాలతో నిర్వహించి, స్వామివారికి మహా మంగళ నిరాజనాలు అర్పించడంతో పాటు మహా నైవేద్యాన్ని నివేదించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ సంతోషంగా పండగ జరుపు కోవాలని, ప్రతి ఒక్కరికి విఘ్నేశ్వరుడైన ఆ మహాదేవుడి అనుగ్రహం పొందాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,లబ్ధిదారులకు రావినూతల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అందించడం జరిగింది. వివిధ ప్రవేట్ హాస్పిటల్ వైద్యం చేయించుకున్న, నరసింహారావు, జి విజయలక్ష్మి, బి భారతి, జి లక్ష్మీ ప్రియ, జై శైలజ, షేక్ ముస్తఫా సాహెబ్, బి నర్సమ్మ, జే కిట్టమ్మ, జి నవ్య, ఎం నాగమణి, ఎస్ సుజాత, జె హేమంత్ కుమార్, జై నర్మదా, బి రంగయ్య, పి మధుసూదన్ రావు, లకు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోగా భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో , గ్రామ శాఖ అధ్యక్షులు వట్టికుంట రామకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ పాషా, జోనబోయిన గోవిందు, చేబ్రోలు మల్లికార్జున్, మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ కే బడే, కొమ్మినేని నాగేశం,ఎస్ కే జానీ, బంధం సైదులు, ఎస్కే సద్దాం, భూక్య భద్రు నాయక్, శ్రీ పాటి నాగరాజు,ఎస్కే నాగుల్ మీరా, కొత్తపల్లి రవి, కొమ్మినేని నరసయ్య, ఆవునూరి సత్యనారాయణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులపై డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు

చేసిన రావినూతల గ్రామవాసి గుగులోతు మురళి

కరెంటు మీటర్ దరఖాస్తుపై సంతకం కావాలంటే డబ్బులు అడిగినా

లైన్ ఇన్‌స్పెక్టర్

వినియోగదారున్ని తప్పుదోవ పట్టించిన ఏ ఈ పై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి గుగులోత్ మురళి సెకండ్ క్యాటగిరి మీటర్ కోసం దరఖాస్తు చేసుకోగా లైన్ ఇన్స్పెక్టర్ ఆన్లైన్ విధానం వచ్చిన తర్వాత కరెంటు స్తంభం నుంచి 30 మీటర్ల లోపు ఉంటేనే కనెక్షన్ ఇస్తామని లేకపోతే రూ.3000లు ఇస్తే దరఖాస్తు పై సంతకం పెడతానని డబ్బులు అడిగాడు నేను ఇవ్వలేనని అనడంతో ఏఈతో మాట్లాడుకోండి అని చెప్పడంతో ఏఈ వద్దకు వెళ్లడంతో ఇవ్వడం కుదరదని తమ సంతకం లేకపోయినా ఆన్లైన్ చేసుకోవచ్చు అని వినియోగదారుడు అయినటువంటి మురళిని తప్పుదోవ పట్టించారు. బోనకల్ మండల పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎంకు డబ్బులు అడిగినా లైన్ ఇన్‌స్పెక్టర్ పై, వినియోగదారుని తప్పుదోవ పట్టించిన ఏఈపై దరఖాస్తు రూపంలో తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 08

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని ఆదివారం ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ రాష్ట్ర నూతన పిసిసి చీఫ్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ అని, కష్టపడ్డ కార్యకర్తకు తగిన ప్రాధాన్యత దక్కిందని ఆమె కొనియాడారు. పిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని, పార్టీలో కష్టపడే వారికి ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన రెడ్డి బిడ్డలకు సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన రెడ్డి బిడ్డలకు హనుమకొండ పోస్టల్ కాలనీలో ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో అవార్డులు అందుకున్న రెడ్డి బిడ్డలు విద్యుత్తు రంగంలో డివిజనల్ ఇంజనీర్ సాంబరెడ్డి, వైద్యరంగంలో యూరాలజిస్ట్ మన్నెం శ్రీనాథ్ రెడ్డి, రా రైస్ మిలర్స్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన పాడి గణపతి రెడ్డి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బొమ్మినేని సంధ్యారెడ్డి, ఇటీవల పదోన్నతి పొందిన కామిడి సతీష్ రెడ్డి లను తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆర్జుల కిషన్ రెడ్డి అధ్యక్షతన అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి అంటే కులం కాదని గుణం అని, రెడ్లు వివిధ రంగాల్లో రాణిస్తూ అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ రంగంలో సాంబ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్గా ఎన్నో పథకాలు సాధించి, ఉత్తమ డిఈగా అవార్డు పొందడం గర్వకారణమని అన్నారు. అదే విధంగా ముత్య కిడ్నీ సెంటర్ యూరాలజిస్ట్ డాక్టర్ మన్నెం శ్రీనాథ్ రెడ్డి ఇటీవల జాతీయ సదస్సులో తన ప్రతిభ చూపి ద్వితీయ స్థానం పొందారని, జనగామ జిల్లాలో బి.సంధ్యారెడ్డి ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బెస్ట్ మహిళా ఉపాధ్యాయులుగా జిల్లా విద్యాశాఖచే సన్మానింపబడటము

అభినందనీయమన్నారు. రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన పాడి గణపతి రెడ్డిని కూడా ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో కూడా రెడ్లు మరిన్ని రంగాలలో రాణించి మరెన్నో అవార్డులను సొంతం చేసుకుని తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొంది సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్లు సంఘటితంగా ఉండాలని, రెడ్డి కార్పొరేషన్ నిధులను ప్రభుత్వం ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు డా. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ తాను యూరాలజిస్ట్ గా అందరి సహకారంతో భువనేశ్వర్ లో జరిగిన జాతీయ సదస్సులో కిడ్నీ వ్యాధిగ్రస్తులపై పరిశోధనలు చేసి రూపొందించిన పరిశోధన పత్రం అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలను గడిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు నల్ల రాజిరెడ్డి, రావుల నరసింహారెడ్డి, చాడా జైహింద్ రెడ్డి, నిమ్మ సుదర్శన్ రెడ్డి, గోలి భక్కా రెడ్డి, ముదిగంటి వెంకట్ రెడ్డి, రాధారపు సంజీవ రెడ్డి, గంగిడి ప్రభాకర్ రెడ్డి, కొరల్ల విద్యాసాగర్ రెడ్డి, రావుల రమెందర్ రెడ్డి, నాగవెల్లి కేశవరెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, వీశం రమణా రెడ్డి, నరహరి తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నర్సింహ రెడ్డి, ప్రకాష్ చందర్ రెడ్డి భారీ సంఖ్యలో రెడ్డి సంగం నాయకులు పాల్గొన్నారు.

దీప్తి జీవాంజికి రూ.కోటి నజరానా

పారాలింపిక్స్ కాంస్య విజేత దీప్తి జీవాంజికి

రూ.కోటి నజరానా, గ్రూప్- 2 ఉద్యోగం

భారీ నజరానా ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: పారిస్ పారాలింపిక్స్-20024లో సత్తాచాటిన యువ అథ్లెట్ దీప్తి జీవాంజికి రాష్ట్ర ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఆమెకు రూ.కోటి నగదు, గ్రూప్ -2 ఉద్యోగంతోపాటు వరంగల్‌లో 500 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీప్తి కోచ్ ఎన్.రమేశ్‌కు రూ.10 లక్షల ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారాలింపిక్స్‌లో పాల్గొనే క్రీడాకారులకు శిక్షణ, ఇతర ప్రోత్సాహం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. యువ అథ్లెట్ దీప్తి జీవాంజి, ఆమె కుటుంబ సభ్యులు, కోచ్, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపి బలరాం నాయక్, ఎంఎల్ఎ కెఆర్ నాగరాజు శనివారం సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పారాలింపిక్స్-20024లో సత్తాచాటిన దీప్తి జీవాంజిని సిఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇదీ జీవాంజి దీప్తి ప్రస్థానం

అథ్లెట్ జీవాంజి దీప్తి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామం. దీప్తి విజయాల వెనక తల్లిదండ్రులు యాదగిరి, లక్ష్మి కృషి అపారం. వారిది నిరుపేద కుటుంబం. దీప్తికి మానసిక వైకల్యం ఉండటంతో ఆమె తండ్రి తల్లడిల్లారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ప్రజా పాలనా అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : బాలకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఐఎన్‌టియుసి ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున కార్గే కు ఏఐసీసీ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పగ్గాలు అప్పజెప్పడం దేశం గర్వించదగ్గ విషయమని అన్నారు. పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రజాపాలన అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. బీసీ సామాజిక వర్గానికి పిసీసీ పగ్గాలు అప్పజెప్పడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందన్నారు. బీసీ సామాజిక వర్గానికి పిసిసి పగ్గాలు అప్పజెప్పడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

గణేష్ మండపా నిర్వాహకులకు అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలి,సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాల ను జరుపుకోవాలని నాగారం సీఐ రఘువీర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు తిరుమలగిరి పోలీస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన గణేష్ ఉత్సవాల నిర్వాణ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా సిఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది. ఉత్సవాలు భక్తి భావంతో జరుపుకోవాలని తెలిపారు. మండపాల వద్ద కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి. ఎలాంటి సంఘటనలు జరిగిన అనుమతి అర్జీదారులు, ఉ త్సవకమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. మడపాల ఏర్పాటుకు నాణ్యమైన సామాగ్రి ఉ పయోగించాలి. విద్యుత్ వైర్లు బాగుండాలి. మండపాలు రోడ్లపై ఏర్పాటు చేయవద్దు. ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దు.డీ జే లకు, బాణాసంచా కు అనుమతి లేదు. నిబంధనలు పాటించాలనీ తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధన ప్రకారమే ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకే గణేష్ మండపాల వద్ద పూజా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛని య సంఘటనలు జరగకుండా కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు. మతసామరస్యాన్ని రెచ్చగొట్టే విధంగా ఎవరు కూడా ప్రవర్తించరాదని చెప్పారు. శాంతి భద్రతలకు ఆకంటం కలిగిస్తే చట్ట పరమైన చర్య తీసుకుంటామన్నారు. నిమజ్జనం రోజున ఉదయం వేళలో నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుల్లు మందు కొట్టు.. వైన్స్‌కు దండం పెట్టు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మందుబాబులం.. మేము మందుబాబులం.. మందుకోడితే మాకు మేమే మహారాజులం... కల్లుతాగి గంతెస్తాం.. సారా తాగి చిందేస్తాం.. మందంతా దిగేదాకా లోకాన్నే పాలిస్తాం అన్న పాట చందంగా ఉందీ వ్యక్తి వ్యవహారం... మద్యం అలవాటు చాలా మందికి ఉంటుంది. కొందరు తాగిన తర్వాత గుట్టు చప్పుడు కాకుండా వారి ఇళ్లకు వెళ్తుంటారు.అయితే కొందరు మాత్రం కిక్కు ఎక్కువై రోడ్డు మీద నానా రభస చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంటారు. కొందరైతే అసలెక్కడ ఉన్నామో, ఎక్కడ పడుకున్నామో తెలియని పరిస్థితిలో ఉ ంటారు.ఇటీవల ఈతరహా ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. అధికారులు వీరి మీద చర్యలు తీసుకున్నప్పటికీ అవి ఆశించినంత ఫలితాలను ఇవ్వడం లేదనే చెప్పాలి. తాజాగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా గల వైన్ ముందు ఓ వ్యక్తి పీకల దాకా మద్యం సేవించిన మత్తులో వైన్స్ ముందు రోడ్డుపైనే పడిపోయి పడుకున్న దృశ్యం టైమ్స్ ఆఫ్ వార్త క్లిక్ మనిపించింది.ఆ వ్యక్తి మద్యం మత్తులో వైన్స్ కు దండం పెడున్నట్లుగా కనబడుతూ ఉ ండడంతో జనాలు వింతగా చూస్తూ వెళుతున్నారు.మత్తులో రోడ్డుపై అడ్డంగా పడుకున్న ఆ వ్యక్తిని అక్కడే డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ పోలీసులు గాని, వైన్స్ నిర్వహకులుగాని అక్కడినుండి తొలగించక పోవడంతో అటుగా తిరిగే వాహనదారులు కొంతమేర ఇబ్బందులు పడ్డారు.

టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు భువనగిరి ప్రజా ప్రతినిధుల సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నియమితులైన సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కోర్ట్ నాకు ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో ఆయనను ఆదివారం సన్మానించారు..

పెద్ద చెరువు కొలనులో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



మన్సూరాబాద్ డివిజన్ పెద్ద చెరువు కొలను ప్రాంగణంలో గణపతి నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ అన్ని వసతులతో వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగింది.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నిమజ్జనం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మన్సూరాబాద్ పరిసర ప్రాంత వినాయక మండపాల నిర్వాహకులు గణనాథులను నిమజ్జనం చేయడానికి తరలిరావాలని భక్తులకు అన్ని రకాల వసతులను ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.పెద్ద చెరువు కొలను ప్రాంగణానికి తరలివచ్చే గణనాధులకు కనెక్టింగ్ రోడ్లకు ఇరువైపులా సాఫీగా ఉ ండాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది.పెద్ద చెరువు ప్రాంగణంలో పిల్లలు క్రికెట్, వాలీబాల్ తదితర స్పోర్ట్స్ ఆడుకోవడానికి అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను శ్రమదానం చేసి తొలగించడంజరిగిందని, తల్లిదండ్రులు పిల్లలకు స్పోర్ట్స్ కు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వేమన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,బిజెపి నాయకులు నాంపల్లి రామేశ్వర్, కవిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం ఏర్పాట్లను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌సురేష్, జవాన్‌యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్ల మహేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపు రం డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో జై భవాని మా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన గణపయ్య మండపంలో గణనాథుడి విగ్రహ దాత ఓరుగల్లు లెజెండ్ పురస్కార గ్రహీత, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల. మహేందర్ రెడ్డి ఆయన సతీమణి కుటుంబ సభ్యులతో కలసి ఆదివారం గణనాథునికి మొదటి పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం పూజా కార్యక్రమానికి విచ్చేసిన పరిసర ప్రాంతాల కాలనీవాసులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా గణనాథుని సమక్షంలో విద్యార్థులకు వ్యక్తిత్వ భౌతిక మానసిక ఆధ్యాత్మిక వికాసానికి ఆలంబనగా నిలిచే "రేపటి పౌరులు" అనే గ్రంథాన్ని ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు ఎక్కడ ఏ పూజా కార్యక్రమాలు నిర్వహించిన మొట్టమొదట భక్తుల చేత విశేష పూజలు అందు కునేది గణనాథుడన్నారు.నిత్యం గణనాథుని సేవిస్తే విఘ్నాలు తొలగి విజయాలు చేకూరు తాయన్నారు. చిన్నారుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించేలా రేపటి పౌరులు అనే గ్రంథాన్ని వారికి అందించడం అనే చిరు ప్రయత్నం ఆత్మసంతృప్తిని కలిగించిందన్నారు.పండుగలు ప్రజల మధ్య అనురాగాలు ఆప్యాయతలను పెంపొంది స్తాయని చిన్నపిల్లల నుండి పండు ముదుసలి వరకు వినాయక చవితి పండుగను జరుపుకోవడం మన పండుగల్లో ప్రత్యేకత అన్నారు. గణపయ్య భక్తులు ఆయనను పూజించి ఆయన ఆశిస్సులు అందుకొని సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆయన ఆకాంక్షించారు. మండపం వద్ద గణనాథుని ప్రత్యేక గీతాలతో, గణపతి బప్పా మోరియా ఆదాలద్దు చోరియ అంటూ భక్తుల నినాదాలతో పరిసర ప్రాంతాలు మారు మ్రోగాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెలను అపహరించకపోతున్న దొంగల అరెస్ట్ రిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఇటీవల కాలంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ గ్రామాలలో దొంగతనాలను చేస్తూ గొర్రెలను అపహరించుకొని పోతున్న దొంగలను భువనగిరి రూరల్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసారు. హనుమకొండ జిల్లా మైలవరం మండలం కొండపర్తి గ్రామం చెందిన రాయపురం నరేష్ (27), జనగాం జిల్లా లింగాల గణపురం మండ లం, కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవరాయ నరేష్ (30), మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిల్ కోడు గ్రామానికి చెందిన రుద్రాక్షల కంటయ్య అలియాస్ శ్రీకాంత్ లను రూరల్ స్టేషన్ హౌస్ అధికారి సంతోష్ కుమార్ సారధ్యంలో రూరల్ ఎస్ఐ వీరస్వామి, క్రైమ్ కానిస్టేబుల్ చెన్నకేశవులు కలిసి గొర్రెను అపహరించు కొని పోయే దొంగలతో పాటు, గొర్రెలను తీసుకెళ్లిన వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై వీరస్వామి తెలిపారు. దొంగలించకపోయిన గొర్రెలను విక్రయించగా వచ్చిన 29 వేల రూపాయలతో పాటు టాటా ఏసీ వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నేరస్థలపై క్రిమినల్ కేసు నమోదుచేసి జుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు వీరస్వామి వివరించారు. నేరస్థులంతా రామంతపూర్ లో నివసిస్తుండగా విశ్వసిని సమాచారం మేరకు దాడి చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు

ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ

టైమ్స్ఆఫ్ వార్త-పర్వతగిరి:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ కొనసాగిస్తున్న యాజమాన్యా లపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆదివారం పర్వతగిరి మండలంలోని ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కుపిండి ఫీజులను వసూలు చేస్తున్నారని, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ఉంటే ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పర్వతగిరి మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు వానోస్తే వలవల, గాలోస్తే గలగల అన్న చందంగా నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డులలో నడుపుతున్నారనీ, వరుసగా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ నీరు నిలిచి, గోడలు తడిచి, రేకులకు విద్యుత్ షాక్ కొట్టినా మాకెంటనే విధంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. ఫైర్ సేఫ్టీ లేకుండా, విద్యార్థులకు సరిపడా బాత్రూంలు లేకుండా, ఆట స్థలం లేకుండా విద్యార్థులకు కనీస అవసరాలు లేకుండా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలు నడుపుతున్నారనీ, బీఈడీ అర్హత లేనటువంటి ఇంటర్మీడియట్ వాళ్లను ఫ్యాకల్టీగా పెట్టి, విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు చూస్తూ కూడా నిమ్మకు నీరెత్తనట్టుగా ఎంఈఓ, డీఈవోలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోనటువంటి వైనం. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే ప్రైవేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ గర్ల్స్ కన్వీనర్ శ్రీజ, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, అక్షయ్, అభిషేక్, ఈశ్వర్, హరీష్, కౌశిక్, సిద్ధార్థ, అభినయ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దూకుడు ప్రదర్శిస్తున్న హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)..

చేసినా హైడ్రా ఎవరి అభ్యంతరాలను పట్టించుకోకుండా హైడ్రా కూల్చివేతలను కొనసాగించింది. మల్లంపేట్ చెరువు వద్ద విల్లాల్లోని ఇంటి సామాగ్రిని బయటపెట్టగా.. కమిషనర్ రంగనాథ్ వెంటనే స్పందించి.. ఇండ్లలోని వస్తువులను మరల ఇంటిలోపిలికే తరలించారు. నివాసమున్న ఇండ్లను కూల్చివేయమని చెప్పడం అధికారులు వెల్లడించారు. అక్రమ నిర్మాణాల్లో మాజీ ఎమ్మెల్యే సున్నం చెరువు, పెద్ద చెరువు, మల్లంపేట కత్వా ప్రాంతాల్లోని కూల్చివేసివి నిర్మాణ దశలోనే ఉ న్నాయి. మల్లంపేట్ కత్వా వద్ద విలాలను నిర్మించిన శ్రీలక్ష్మీ నివాస్ సంస్థ చేపట్టిన నిర్మాణాలను నేలమట్టం చేసింది. అమీన్‌పూర్‌లో కూల్చివేసిన నిర్మాణాలు ప్రధానంగా కాంపౌండ్ గోడలు, గదులు, షెడ్‌ల రూపంలోని ఆక్రమణలే ఉన్నాయి. ఏపీకి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడికి చెందిన నిర్మాణాలుగా హైడ్రా అధికారులు గుర్తించారు. సున్నం చెరువు ఎఫ్‌టిఎల్‌లో నిర్మించిన కొన్ని షెడ్లు నిర్మించి హోటల్‌ను వాణిజ్యపరంగా వినియోగిస్తున్నందున కూల్చివేసినట్టు అధికారులు వెల్లడించారు. సున్నం చెరువు ప్రాంతాల్లో గోపాల్ అనే వ్యక్తిఅక్రమ నిర్మాణాలు చేపట్టారనీ, అమీన్ పూర్‌లో విజయలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే కాటసాని భూపల్ రెడ్డిలు కలిసి నిర్మాణాలను ,చేపట్టిన్టుట అధికార వర్గాలు వెల్లడించాయి.

నేనే కూల్చివేస్తా : మురళీమోహన్

జయభేరి కన్‌స్ట్రక్షన్ సంస్థ గచ్చిబౌలిలోని రంగలాల్ కుంట చెరువును ఆక్రమించుకున్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో కమిషనర్ రంగనాథ్ ఆ చెరువును పరిశీలించారు. అనంతరం ఎఫ్‌టిఎల్ పరిధిలోకి కొంత మేర మెష్ వచ్చినట్టు నిర్మాణ సంస్థకు తెలియజేసి దానిని తొలగించాలని సూచించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు

ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ

టైమ్స్ఆఫ్ వార్త-పర్వతగిరి:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ కొనసాగిస్తున్న యాజమాన్యాల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆదివారం పర్వతగిరి మండలంలోని ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కుపిండి ఫీజులను వసూలు చేస్తున్నారని, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ఉంటే ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పర్వతగిరి మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు వానోస్తే వలవల, గాలోస్తే గలగల అన్న చందంగా నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డులలో నడుపుతున్నారనీ, వరుసగా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ నీరు నిలిచి, గోడలు తడిచి, రేకులకు విద్యుత్ షాక్ కొట్టినా మాకెంటనే విధంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. ఫైర్ సేఫ్టీ లేకుండా, విద్యార్థులకు సరిపడా బాత్రూంలు లేకుండా, ఆట స్థలం లేకుండా విద్యార్థులకు కనీస అవసరాలు లేకుండా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలు నడుపుతున్నారనీ, బీఈడీ అర్హత లేనటువంటి ఇంటర్మీడియట్ వాళ్లను ఫ్యాకల్టీగా పెట్టి, విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు చూస్తూ కూడా నిమ్మకు నీరెత్తనట్టుగా ఎంఈఓ, డీఈవోలు

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోనటువంటి వైనం. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే ప్రైవేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ గర్ల్స్ కన్వీనర్ శ్రీజ, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, అక్షయ్, అభిషేక్, ఈశ్వర్, హరీష్, కౌశిక్, సిద్ధార్థ, అభినయ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన అధికారులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై గత కొన్ని రోజులుగా ఎన్.హెచ్-563 పై రోడ్డు ప్రమాదాలు జరిగి, పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకై వర్ధన్నపేట సిఐ కె.శ్రీనివాసరావు, జాతీయ రహదారి అధికారులు టీ.టీ.ఐ. సిఐ బి.శ్రీనివాసరావు, ఎ.ఈ. మదన్ సమిష్టిగా కలిసి రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. ఆదివారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ నుండి రాయపర్తి మండలం కిష్టాపూర్ క్రాస్ రోడ్ వరకు ఎక్కడెక్కడ రోడ్డు మూలమలుపుల వద్ద ప్రమాదకరంగా ఉంది, వర్షాల వల్ల రోడ్డు ఎక్కడ గుంతలు పడేలా ఉన్నాయని పరిశీలించి, రోడ్డు యాక్సిడెంట్ జరిగే అవకాశాలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయని, ప్రమాదాల నివారణ కొరకు రంబుల్ స్ట్రిప్స్, బారికేడ్స్, సోలార్ బ్రింకింగ్ లైట్స్ వేయించాలని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నివారించాలని రోడ్డును పరిశీలించి, పలు సూచనలు చేసి, తగిన చర్యలు చేపట్టాలని సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సై ఏ.ప్రవీణ్ కుమార్, రాయపర్తి ఎస్ఐ కే.శ్రవణ్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు త్వరలో వడ్డీ లేని రుణాలు

(మొదటి పేజీ తరువాయి)..

పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా రాబోయే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళలకు అందించనున్నారు. గ్రామాల్లో మహిళా వ్యాపార వేత్తలను తయారు చేయాలన్న ఉద్దేశంతో సున్న వడ్డీ రుణాలను అందించేందుకు సంకల్పించింది. దీని కోసం ప్రతి నియోజవర్గం పరిధిలో ప్రత్యేక మినీ పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను ఆయా కలెక్టర్ల ద్వారా రూపొందిస్తున్నారు. తెలంగాణ మహిళా శక్తి భాగంగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. 2014 నుంచి అమల్లో ఉన్న ఈ పథకంలో మహిళా సంఘాలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుని సకాలంలో చెల్లిస్తే, వారు చెల్లించిన వడ్డీని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. 2019-20 వరకు ప్రభుత్వం ఈ వడ్డీలపై రాయితీ ఇచ్చింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ పథకానికి నిధులు నిలిచిపోయాయి. గతంలో బకాయి ఉన్న నిధులను కూడా ప్రభుత్వం చెల్లించనుంది. ఇకపై ప్రతి ఆరు నెలలకోసారి క్రమం తప్పకుండా వడ్డీని మహిళా సంఘాలకు రీయంబర్స్‌మెంట్ చేస్తుంది. వీటితోపాటు మహిళా సంఘాలకు మరికొన్ని పథకాలను కూడా ప్రభుత్వం అమలు చేయనుంది. ఒక్కో గ్రామ సమాఖ్య పరిధిలోని సంఘాలకు రూ.కోటి వరకు రుణాలు మంజురు చేస్తారు. మొదటి ఏడాది రాష్ట్రంలోని 5 వేల గ్రామాలకు రూ.5 వేల కోట్ల వరకు రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. వీటి ద్వారా ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికో

ప్రత్యేక చిన్నతరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తారు. ఇలా డ్వాక్రా సంఘాల మహిళలందరికీ ఉపాధితో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యే కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊతమిస్తుంది. సకాలంలో వడ్డీలు చెల్లించిన వారికి మహిళా సంఘాలకు ఆ మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి వారి ఖాతాల్లో జమ చేస్తుంది. స్థానిక మహిళలు, తెల్లరేషన్ కార్డు కలిగిన వారే ఈ బుణాలకు అర్హులని తెలుస్తోంది. ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను త్వరలోనే జారీ చేస్తుందని అధికార వర్గాల సమాచారం.

తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు..

5 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్: రాష్ట్రాన్ని వర్షాలు వదలటంలేదు. ఆదివారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరునుంచి భారీ వర్షాలు కురిశాయి. గ్రేటర్ హైదరాబాద్‌ను మళ్లీ తడిపేశాయి. ఉదయం నుంచి మేఘావృతంగా ఉన్న ఆకాశం ఒక్కసారిగా కుండపోత వర్షం కుమ్మరించింది. నగరం లోని పలు ప్రాంతాల్లో రొడ్లు జలమయంగా మారాయి. బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం జగద్గిరిగుట్ట ,జీడిమెట్ల, ముషీరాబాద్, దిల్‌సుఖ్ నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మం జిల్లాలోని కొల్లూరులో 115.2మి.మి వర్షం కురిసింది. మహబూబాదాద్‌లో 114.7, బయ్యారంలో 105జ7, అల్లూడ్‌లో 103, వైరాలో 90.9, గార్లలో 87, నేలకొండూరులో 87, డోర్నకల్‌లో 76 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కుసిరింది.

రాగల మూడు రోజులు వర్షాలు:

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆదివారం నుంచిభారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం

శాశ్వత వేదిక నిర్మాణం అభినందనీయం

వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో కమ్మగోని ఐలమ్మ-ఎల్లయ్యల జ్ఞాపకార్థంగా వారి కుమారులైన కమ్మగోని సుధాకర్ గౌడ్, స్వామి నాయుడు, రవీందర్, కుమారస్వామి, రాజకుమార్ లు వారి సొంత ఖర్చులతో శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, గ్రామానికి చెందిన సమస్యలపై ప్రజలు చర్చించుకోవడానికి ఒక సభా ప్రాంగణంలా ఉండేలా శాశ్వత వేదికను నిర్మించారు. ఆదివారం ఈ వేదిక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొని, ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టడం, ప్రజలకు ఉపయోగపడేలా సేవలు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్, రాములు, వెంకటేశ్వర్లు, విద్యాజ్యోతి యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్

శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు

కుల్ల యాకాంతం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ పీసీసీ కొత్త ఛీఫ్ గా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించారు. ఆయన నియామకం పట్ల వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకుడు కుల్ల యాకాంతం సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం యాకాంతం మాట్లాడుతూ...ప్రస్తుతం తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ మూడేళ్ల పాటు టిపీసీసీ పదవిలో కొనసాగనున్నారు. ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నుంచి పీసీసీ చీఫ్ గా ఎదిగిన మహేశ్ కుమార్ గౌడ్ కు యాకాంతం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందని, అందుకోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరం కలసి కృషి చేయాలని అన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు

(మొదటి పేజీ తరువాయి)..

ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వృత్తిలో ఉన్నవారు బంధుమిత్రుల కోసమే పని చేస్తారనే అభిప్రాయాన్ని పోగొట్టేందుకు ప్రజాభిప్రాయం, పాత్రికేయుల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రజాపాలన సాగిస్తున్నదని తెలిపారు. జర్నలిస్టు వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇటీవల రాజకీయ పార్టీలు పెట్టిన పత్రికల్లో జర్నలిస్టులు ఇతరుల కార్యక్రమాలను ఇబ్బంది పెట్టేందుకే అన్నట్టుగా ఉన్మాదిగా వ్యవహరించే ధోరణి పెరిగిందని తెలిపారు. ఈ పరిస్థితిని ఎలా పరిష్కరించాలో సూచించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. జర్నలిస్టుకు నిర్వచనం ఏంటి? ఎవరిని జర్నలిస్టుగా గుర్తించాలి? అనేది తనకు సమస్యగా మారిందని సీఎం తెలిపారు. ఇటీవల కాలంలో ఒకరు యూట్యూబ్ అంటే మరొకరు నా ట్యూబ్ అంటూ జర్నలిస్టు అని చెప్పుకుంటున్నారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడిటియేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత, ఇంటిస్థలం ఇచ్చే విషయంలో నిబద్ధత కలిగి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో ఆ ట్యూబ్ అంటూ ఈ ట్యూబ్ అంటూ గొట్టం పట్టుకుని తమకు తాము జర్నలిస్టులుగా చెప్పుకుంటూ సమాజంతో వ్యవహరించే తీరును ఆయన విమర్శించారు. ఇలాంటి వారిపై దాడి జరగగానే జర్నలిస్టులపై దాడిగా ఆపాదించుకోవద్దని సూచించారు. జర్నలిస్టుల నైతిక హద్దు చెప్పాలని ప్రశ్నించారు. ఎలాంటి భాష, పదప్రయోగం ఉపయోగించాలి? అని ప్రశ్నించారు. జర్నలిస్టుల్లో ప్రజల సమస్యలను వెలికి తీసే ఒక వర్గం ఉంటే, మరో వర్గం పత్రికల యజమాన్యాల ముసుగులో ఉన్న రాజకీయ నాయకులను వెనుకోసుకునే వారున్నారని తెలిపారు. సీఎంఓ, సచివాలయం, అసెంబ్లీ పాసులకు సంబంధించి ఎవరికి ఇవ్వాలనే దానిపై విధి విధానాలు రూపొందించాలని సీఎం సూచించారు. దెబ్బతిన్న వ్యవస్థలను సరి చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేండ్లలో రాష్ట్రానికి ఒక విధానమంటూ లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. పర్యాటకం, విద్యుత్, క్రీడలు, జర్నలిజం ఇలా ఒక్కో వ్యవస్థను సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. మీడియా అకాడమీ కార్యకలాపాల నిర్వహణ కోసం రూ.10 కోట్లను సీఎం స్పెషల్ ఫండ్స్ నుంచి విడుదల చేయనున్నట్టు తెలిపారు.

ఆందోళన వద్దు

ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న మరో రెండు, మూడు వేల మంది జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో నాలుగో సిటీగా వస్తున్న ఫ్యూచర్ సిటీలో వారిని భాగస్వాములు చేస్తామన్నారు. అలాగే గ్రామీణ, మండల విలేకరుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ నాయకులు, పాత్రికేయులు పరస్పరం గౌరవించుకున్నప్పుడే సమాజం మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066